www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Hyderabad, Rangareddy, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 211 | బుధవారం | 29 జులై, 2026

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 9014966169

## హామీలు అమలు చేయకపోతే మళ్లీ ఉద్యమం

- విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లన్నీ ఉపసంహరించాలన్న సీజేపీ
- పోలీసు చర్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్
- లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

2



- సీజేపీ స్ఫూర్తి..

## తెలంగాణ ఎంట్రిన్ పార్టీ

- కొత్త రాజకీయ పార్టీని ప్రకటించిన నిరుద్యోగ జేఏసీ
- ఉద్యోగం మా హక్కు.. న్యాయం మా లక్ష్యం నినాదంతో ప్రజల్లోకి
- త్వరలోనే ఈసీ వద్ద పార్టీ పేరు నమోదు
- ఓయూ వేదికగా డిమాండ్లు ప్రకటించిన నేతలు

3





# పదేళ్ల జైలు.. రూ.10కోట్ల జరిమానా

**ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినచర్యలు**

## పరీక్షల వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యం

- కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్
- లోక్‌సభలో ప్రజా పరీక్ష సవరణ బిల్లు–2026పై చర్చ
- నీట్ లీక్‌పై ప్రతిపక్షాల రగడ
- విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిపై ఆగ్రహం

**న్యూఢిల్లీ:** నీట్–యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం నేపథ్యంలో ఆరు రోజులుగా కొనసాగిన ప్రతిష్ఠంభనకు తెరపడింది. ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నిరోధం) సవరణ బిల్లు–2026పై మంగళవారం లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. పరీక్షల్లో అక్రమాలను అరికట్టి విద్యార్థులు, యువత భవిష్యత్తును కాపాడేందుకే చట్టానికి మరింత పదును పెడుతున్నామని కేంద్ర ప్రభుత్వం పేర్కొనగా.. నీట్ ఆందోళనల్లో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. బిల్లుపై చర్చను ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు 2024లో తీసుకొచ్చిన చట్టాన్ని మరింత కఠినతరం చేసేందుకు తాజా సవరణలు చేస్తున్నామని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు



మారినా పేపర్ లీక్ ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్న ఆయన.. విద్యార్థులు, యువత ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాన్ని బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రతిపాదిత సవరణల్లో ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన శిక్షలకు అవకాశం కల్పించారు. నేరం రుజువైతే గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10కోట్ల వరకు జరిమానా విధించే నిబంధనలు ఇందులో ఉన్నాయి. వేగవంతమైన విచారణ, కఠిన శిక్షల ద్వారా పరీక్షల వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యమని పేర్కొంది.

### వాటిని ఎందుకు ప్రయోగించారు?

కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. నీట్ లీక్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగం ఎందుకు చేశారని ప్రశ్నించారు. యువతపై పడిన ప్రతి లాఠీ దెబ్బ వారి వెన్నుపైనే కాదు.. తరువాయి 2లో..



# మీకు సిగ్గులేదా?

- రాజీనామా చేసిన వ్యక్తికి ఘన స్వాగతం పలుకుతారా?
- ఆయనేమైనా పాకిస్థాన్‌పై యుద్ధం గెలిచి వచ్చారా?
- పార్లమెంట్‌లో ప్రధాన్‌కు స్వాగతంపై భగ్గుమన్న ప్రతిపక్షాలు
- ప్రజా పరీక్షల సవరణ బిల్లుపై చర్చలో రాజకీయ దుమారం

**న్యూఢిల్లీ:** నీట్–యూజీ–2026 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీలు ఘన స్వాగతం పలకడంపై లోక్‌సభలో ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. మంగళవారం ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నిరోధం) సవరణ బిల్లు–2026పై జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తుతూ అధికార పక్షాన్ని తీవ్రంగా నిలదీశారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో సూపర్‌స్టార్‌కు ఇచ్చినట్లుగా స్వాగతం పలికారు అంటూ విమర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తరువాయి 2లో..





## నెరేళ్ల దాష్టీకం మనం సిగ్గుతో తలదించుకునే సంఘటన

5

- రేవంత్, బండి సంజయ్, కేటీఆర్‌లు బాధితులకు ఎందుకు న్యాయం చేస్తలేరు
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూపాయి అందలేదు.. వారికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్
- నెరేళ్ల ఘటనలో చనిపోయిన గంధం గోపాల్ కుటుంబానికి పరామర్శ

# హైడ్రాను కొనసాగిస్తాం

## ఎవరు అధికారిగా ఉండాలో మాకు స్పష్టత ఉంది

- కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం
- హైడ్రాపై కావాలనే తప్పుడు ప్రచారాలు
- కావాలనే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాలు
- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ:** హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జాకోర్లు మాత్రమే హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట, బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా.. పెద్దలా అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా.. పెద్దలదా అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పై 400కు పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తరువాయి 2లో..



## తెలంగాణకు 11.57 లక్షల ఇండ్లు కేటాయించండి

- ఉపాధి హామీ పథకంలో అదనపు పనులు చేర్చాలని విజ్ఞప్తి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

2

## ప్రశ్నపత్రాల లీకేజీ కారకులను కఠినంగా శిక్షించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం



**ప్రజానావ, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం కురవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైడ్రా, డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ మాన్సూన్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. కుండపోత వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, నాంపల్లి, కోఠి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట, ఎల్‌బీ నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అదే సమయంలో బేగంపేట్, సికింద్రాబాద్, మణికొండ, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కొంపల్లి, ఓల్డ్ సిటీ, అంబర్‌పేట్, కాచిగూడ ప్రాంతాల్లోనూ కుండపోత వర్షం పడింది.

### ప్రయాణికుల ఇబ్బంది

పలుచోట్ల వాహనాలు ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించి, ఉద్యోగులు, ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.భారీ వర్షంతో పాటు ఈదురు గాలులు వీచడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడటంతో రాకపోకలకు ఆటంకం కలిగింది.

## పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతిస్తాం

- గతంలో జరిగిన తప్పులపై కేంద్రం వివరణ ఇవ్వాల్సిందే
- మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌ను ముడిపెట్టి గందరగోళం సృష్టిస్తున్నారు
- అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2



## రీసర్వేతో భూ వివాదాలకు చెక్

- ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి
- సర్వేను గడువులోగా పూర్తి చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి పరామర్శ



సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

# ప్రశ్నపత్రాల లీకేజీ కారకులను కఠినంగా శిక్షించాలి

- గతంలో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతోనే సమస్య
- గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకూ విస్తరించాయి
- కేసీఆర్ హయాంలో రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- ఇకపై సకాలంలో చెల్లింపులు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ: ప్రశ్నపత్రాల లీకేజీలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుని కఠోర శిక్షలు విధించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు తలెత్తడం లేదని, ఆఫ్‌లైన్ పరీక్షల సమయంలోనే ప్రశ్నపత్రాల లీకేజీలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అనంతరం మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా అనుమతులు లేకుండానే కోచింగ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నాయని, వాటిలో కొన్ని ప్రశ్నపత్రాల లీకేజీలకు కేంద్రాలుగా మారుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితిని నివారించేందుకు జాతీయ స్థాయిలో సమగ్ర విధానం రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. విద్యా వ్యవస్థలో రాష్ట్రాల పాత్రను పరిమితం చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, విద్య ప్రధానంగా రాష్ట్రాల పరిధిలో ఉంటే పారదర్శకత మరింత పెరుగుతుందని చెప్పారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న చట్టాన్ని అధ్యయనం చేసిన తర్వాత రాష్ట్రంలో అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేసి, నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో విద్యార్థుల్లో నమ్మకం పెరిగిందన్నారు. పరీక్షల నిర్వహణలో పూర్తిస్థాయి పారదర్శకతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గతంలో గ్లోబరీనా వంటి సంస్థలు అక్రమాలకు పాల్పడినా అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్లే ఆ సంస్థల కార్యకలాపాలు సీబీఎస్ఈ పరీక్షల వరకూ విస్తరించి గందరగోళానికి కారణమయ్యాయని సీఎం ఆరోపించారు. ఇలాంటి సంస్థలపై రాజీపడకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

### దశలవారీగా చెల్లింపులు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ కింద సుమారు రూ.8 వేల కోట్ల బకాయిలు వదిలి వెళ్లిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సరైన వసతులు లేకుండా తప్పుడు వివరాలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేందుకు ప్రయత్నించిన విద్యాసంస్థలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ కొనసాగుతోందన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న విద్యాసంస్థలకు బకాయిలను దశల వారీగా చెల్లిస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్న తప్పుడు ప్రచారాన్ని బీఆర్ఎస్ చేస్తోందని, ఆ ప్రచారానికి బీజేపీ కూడా వత్తాసు పలుకుతోందని సీఎం విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు బకాయిల అంశంపై బీజేపీ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఏ విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అదే ఏడాదిలో పూర్తిగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ముందస్తుగా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసే విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది ఫీజు రీయింబర్స్ మెంట్‌కు సుమారు రూ.2,200 కోట్ల నుంచి రూ.2,400 కోట్ల వరకు అవసరమవుతాయని, ఆ మొత్తాన్ని క్రమం తప్పకుండా విడుదల చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య తెలంగాణలో లేకుండా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# 11.57 లక్షల ఇండ్లు తెలంగాణకు కేటాయించండి

- ఉపాధి హామీ పథకంలో అదనపు పనులు చేర్చాలని విజ్ఞప్తి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ కింద 11,56,915 ఇళ్లను తక్షణమే కేటాయించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ను కోరారు. మంగళవారం న్యూఢిల్లీలోని కృషి భవన్లో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, గ్రామీణాభివృద్ధి కార్యక్ర మాలపై సీఎం సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వడాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం కేంద్రం కేటాయించిన గృహాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడంతో గత పదేళ్లుగా గ్రామీణ పేదలు ఇళ్లకు దూరమయ్యా రని, ప్రస్తుతం భారీ డిమాండ్ నెలకొన్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా నిర్వహించిన సర్వేలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించామని, వీరందరికీ కేంద్రం ఇళ్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) కింద రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా మరిన్ని పనుల ను చేర్చాలని కూడా సీఎం కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల భూముల్లో కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్లు, మల్బరీ తోటలు, పట్టు పురుగుల పెంపకానికి షెడ్లు, ఇంటి పరిసరాల్లో ఆకుకూరలు, కూరగాయల తోటలు, వెదురు వనాల అభివృద్ధి వంటి పనులను ఉపాధి హామీ పథకంలో చేర్చాలని కోరారు. అలాగే కొండ ప్రాంతాల్లో నీటి నిల్వ కందకాలు, తోటలలో తేమ సంరక్షణ పనులు, వరదలు, ఇసుక మేటలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణకు అవసరమైన పనులకు కూడా అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఎంపీ లు డాక్టర్ మల్లు రవి, వేమ్ నరేందర్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, సురేష్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, ఎం. అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారా వు, సెక్రటరీ (కోఆర్డినేషన్) అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతిస్తాం

- గతంలో జరిగిన తప్పులపై కేంద్రం వివరణ ఇవ్వాల్సిందే
- మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌ను ముడిపెట్టి గందరగోళం సృష్టిస్తున్నారు
- అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



న్యూఢిల్లీ: పరీక్షల వ్యవస్థను పారదర్శకంగా, పటిష్ఠంగా మార్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే పరీక్షల సంస్కరణల బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అయితే కొత్త చట్టాలు తీసుకురాకముందు గతంలో జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయని, వాటిలో మూడుసార్లు ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే జరిగాయని పేర్కొన్నారు. దేశానికి ప్రస్తుతం జవాబుదారీతనం, పారదర్శకతతో కూడిన దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని అన్నారు. డాక్టర్ కె. రాధాకృష్ణన్ కమిటీ చేసిన సిఫార్సుల అమలు ఏమైందో కేంద్రం వెల్లడించాలని కోరారు. అదే సమయంలో నందన్ నీలేకని కమిటీ ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించినప్పటికీ, దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రత్యేక బిల్లు తీసుకురాలేదని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో లోక్‌సభ స్థానాలను పెంచాలని చట్టంలో ఉన్నప్పటికీ, 12 ఏళ్లుగా అది అమలు కాలేదన్నారు. ఇప్పటికే అమలులోకి రాని చట్టాలను అమలు చేయని ప్రభుత్వం కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల అనంతరం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని తెలిపారు. 1971 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేశారని, అనంతరం అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ఆ గడువును పొడిగించిందని చెప్పారు. ఈ కాలంలో దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశాయని, ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా అధికంగా పెరిగిందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### హైడ్రాపై తీవ్ర విమర్శలు

హైడ్రాపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావి స్తూ, హైడ్రా వ్యవస్థపై న్యాయస్థానం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిందని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి హైడ్రాను సాధనంగా మార్చిందని ఆరోపించారు. బడా వ్యక్తుల అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టి, సాధారణ ప్రజల ఇళ్లనే లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికార వర్గాలకు చెందిన వారి నిర్మాణాలపై చర్యలు తీసుకో వడం లేదని, ఎంపిక చేసిన లక్ష్యాలపైనే హైడ్రా చర్యలు కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు సంబంధించిన నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిషేధిత భూముల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో నుంచి దిగినప్పుడు రాష్ట్రంలో 16 లక్షల ఎకరాల భూములే నిషేధిత జాబితాలో ఉండగా, ప్రస్తుతం అది కోటి ఎకరాలకు చేరిందని ఆరోపించారు. ఈ పెరుగుదలకు కారణాలు వెల్లడించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో వేలాది ఇళ్లను కూల్చి వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రియల్ ఎస్టేట్ రంగాన్ని అస్థిరపరిచే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. హైడ్రా ప్రజలపై ఒత్తిడి తీసుకొచ్చే, బ్లాక్‌మెయిల్ చేసే సాధనంగా మారిందని ఆరోపించారు. తమ పార్టీ తిరిగి అధికా రంలోకి వచ్చిన వెంటనే హైడ్రా వ్యవస్థను రద్దు చేసి, హైకోర్టు సూచించిన మేరకు పూర్తిగా తొలగిస్తామని కేటీఆర్ ప్రకటించారు. అనంతరం కేటీఆర్ కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, ఐటీ రంగానికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్‌రావు పాల్గొన్నారు.

## అమెరికా రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డివాసి మృతి

ప్రజానావ, రంగారెడ్డి : అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా వాసి మృతి చెందారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన శ్రీపాతి దీపారెడ్డి (44) న్యూజెర్సీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మాడుగుల మండల ంద్రానికి చెంది న పట్టాభి శేఖర్‌రెడ్డి, శశిరేఖ దంపతుల కుమార్తె అయిన దీపారెడ్డికి 20 ఏళ్ల కిందట ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డితో వివాహమైంది. దీపారెడ్డి కారులో ప్రయాణిస్తూ న్యూజెర్సీలో సిగ్నల్ వద్ద ఆగిన సమయంలో మరో కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరికి ఇద్దరు తుళ్లు సంస్కృత, హర్షిత ఉన్నారు.

# హైడ్రాను కొనసాగిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హై డ్రా కార్యాచరణపై తమకు పూర్తి స్పష్టత ఉందని స్పష్టం చేశారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచా రణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయ న్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ స్పందించారు.

# మోదీ పోస్టు తొలగింపుపై కేంద్రం సీరియస్

- మెటాకు సమన్లు జారీ
- 'టెక్నికల్ గ్లిచ్' వివరణతో అసంతృప్తి
- భారత చట్టాలకు అనుగుణంగా కంటెంట్ నియంత్రణ ఉండాలని స్పష్టం
- వివరణ ఇచ్చేందుకు మెటా గ్లోబల్ పాలసీ అధికారి హాజరుకావాలని ఆదేశం



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్‌లో చేసిన పోస్టు కొద్దిసేపు తొలగించబడిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్) గ్లోబల్ హెడ్ ఆఫ్ పబ్లిక్ పాలసీని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ (మెయిటీ) సమన్లు జారీ చేసింది. పోస్టు తొలగింపు సాంకేతిక లోపం వల్లే జరిగిందని మెటా క్షమాపణలు చెప్పినప్పటికీ, ఆ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ స్పష్టం చేశారు. జూలై 23న విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని మోదీ విడుదల చేసిన సెల్ఫీ వీడియోను ఫేస్‌బుక్‌లో పంచుకున్న అనంతరం, ఏఐ ఆధారిత ఆటోమేటెడ్ కంటెంట్ ఫిల్టర్లు పొరపాటున అసలు పోస్టునే కొద్దిసేపు తొలగించాయని మెటా ప్రభుత్వానికి తెలిపినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ప్రముఖ ఖాతాలకు ప్రత్యేక రక్షణ వ్యవస్థను అమలు చేస్తామని కూడా సంస్థ హామీ ఇచ్చింది.

### బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

అయితే, ఈ ఘటనను ఒక్క పోస్టు తొలగింపుగా మాత్రమే చూడబోమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. భారత చట్టాలు, నిబంధనలకు అనుగుణంగానే కంటెంట్ నియంత్రణ వ్యవస్థలు పనిచేయాలని, ఈ విషయంలో మెటా గ్లోబల్ బృందాలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది. ఇటీవలి కాలంలో వాట్సాప్ యూజర్‌నేమ్ ఫీచర్, ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారుల లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన ప్రకటనల అంశాలపై కూడా మెటాకు కేంద్రం నోటీసులు జారీ చేసిన విషయం ప్రస్తావించింది. ఇదిలా ఉండగా, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నియంత్రణ, జవాబుదారీతనంపై చర్చించేందుకు ఆగస్టు 3న పార్లమెంటరీ కమిటీ ఎదుట మెటాతో పాటు ఇతర సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారు.

# హామీలు అమలు చేయకపోతే మళ్లీ ఉద్యమం

- విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లన్నీ ఉపసంహరించాలన్న సీజేపీ
- పోలీసు చర్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్
- లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ: విద్యార్థుల ఆందోళనలకు సంబంధించి నమోదైన ఎఫ్ఐఆర్‌లను పూర్తిగా ఉపసంహరించుకోవాలన్న హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోతే దేశవ్యాప్తంగా మరోసారి భారీ ఉద్యమానికి దిగుతామని కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) హెచ్చరించింది. సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను సాకుగా చూపుతూ ప్రభుత్వం జూలై 25న ఇచ్చిన హామీల నుంచి వెనక్కి తగ్గుతోందని ఆరోపించింది. ప్రభుత్వ ప్రతినిధులతో మంగళవారం జరిగిన చర్చల్లో ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని చెప్పినా, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణపై ఇప్పటికీ ఎలాంటి లిఖితపూర్వక హామీ ఇవ్వలేదని సీజేపీ ప్రధాన ప్రతినిధి సౌరవ్ దాస్ తెలిపారు. ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోకపోతే ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా మళ్లీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. జూలై 20న విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగినట్లు ఆరోపిస్తున్న పోలీసు చర్యలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీజేపీ డిమాండ్ చేసింది. పరీక్షల్లో అక్రమాలను అరికట్టే చర్యలను స్వాగతిస్తున్నప్పటికీ, విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొంది. జూలై 25న జరిగిన ఒప్పందానికి అనుగుణంగా నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు భవిష్యత్తులో ఉద్యమకారులపై కొత్త కేసులు నమోదు చేయబోమని కేంద్రం లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని సీజేపీ జాతీయ ప్రతినిధి ఆశుతోష్ రాణా డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కేసులను ఉపసంహరించుకునే అధికారం ప్రభుత్వానికే ఉందని, వాటిని సాకుగా చూపి హామీల అమలును వాయిదా వేయవద్దని సౌరవ్ దాస్ అన్నారు. విద్యార్థులపై వేధింపులు కొనసాగితే శాంతియుతంగా దేశవ్యాప్తంగా మరోసారి ఉద్యమాన్ని చేపట్టక తప్పదని సీజేపీ స్పష్టం చేసింది.

# రీసర్వేతో భూ వివాదాలకు చెక్

- ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి
- సర్వేను గడువులో పూర్తి చేయాలి
- మంత్రి పొంగులేటి

ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ–సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో అమలు చేసి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ–సర్వే కొనసాగుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి రీ–సర్వే ప్రయోజనాలపై రైతులు, భూ యజమానులకు అవగాహన కల్పించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజల సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని సూచించారు. రీ–సర్వే పనులను జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, రెవెన్యూ, సర్వే శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. డీజీపీఎస్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే నిర్వహించి ప్రతి భూమికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయిస్తామని, అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ నంబర్ కేటాయించి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామని మంత్రి తెలిపారు. నక్షాలు లేని 373 గ్రామాల్లో కూడా రీ–సర్వేను వేగంగా పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

### పెద్ది సుదర్శన్‌రెడ్డికి పరామర్శ

మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## బీఆర్ఎస్ పాలనపై కవిత క్షమాపణలు స్వాగతిస్తున్నాం

### కేసీఆర్ అసెంబ్లీకి వస్తే గౌరవిస్తాం: శ్రీధర్ బాబు

ప్రజానావ, హైదరాబాద్ : బీఆర్ఎస్ పాలనపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్షమాపణ లు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత పాలకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలని కవితకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాడారు. బీఆర్ఎస్ నేతలు డబుల్ 420 అని అభివర్ణించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం సీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నా మని అన్నారు. అసెంబ్లీకి వస్తే ఆయన మర్యాదకు ఇబ్బంది రానివ్వ మని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైడ్రా మంచిదని సాధారణ ప్రజలు చెబుతున్నారని తెలిపారు. తాము చెప్పాల్సింది కోర్టుకు చెబుతామని అన్నారు. రాజకీయం కోసమే హైడ్రాకు వ్యతిరేకమైన పిటిషన్లు వేస్తున్నారని ఆరోపించారు. హైడ్రాకి వ్యతిరే కంగా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసు న్నాయని, మీడియాలో, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారా న్ని తీసుకెళ్తోందంటూ బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు నిప్పులు చెరిగారు.

# మీకు సిగ్గులేదా?

(మొదటిపేజీ తరువాయి)

కూడా రాజీనామా చేసిన మాజీ మంత్రికి బీజేపీ సభ్యులు ఘనంగా స్వాగతం పలకడాన్ని ప్రశ్నించారు. చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోయ్ తీవ్రస్థాయిలో స్పందిస్తూ.. 2024లో కూడా ధర్మేంద్ర ప్రధానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు రాజీనామా చేసి వచ్చిన ఆయనకు పాకిస్థాన్‌పై యుద్ధం గెలిచి వచ్చిన వ్యక్తిలా స్వాగతం పలికారు. మీకు సిగ్గులేదా? అంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2024లో నీట్ ప్రశ్నాపత్రం లీక్ అనంతరం ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని చారిత్రక నిర్ణయంగా ప్రచారం చేసిందని, కానీ 2026లో మళ్లీ ప్రశ్నాపత్రం లీక్ కావడం ద్వారా ఆ చట్టం పూర్తిగా విఫలమైందని గొగోయ్ ఆరోపించారు. ఇప్పుడు తీసుకొచ్చిన సవరణలు కూడా పరిస్థితిని మార్చలేవని వ్యాఖ్యానించారు.

### విద్యార్థుల భవిష్యత్తును అవమానించినట్లే..

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా సోమవారం ఎక్స్ వేదికగా ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఇచ్చిన స్వాగతాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. దేశ విద్యా వ్యవస్థను దెబ్బతీసి, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును సంక్షోభంలోకి నెట్టిన వ్యక్తిని ఘనంగా సత్కరించడం అంటే విద్యార్థుల భవిష్యత్తునే అవమానించినట్లేనని పేర్కొన్నారు. ప్రజల, ముఖ్యంగా యువత ఆగ్రహానికి భయపడి మాత్రమే ప్రధాన్ రాజీనామా చేశారని కూడా వ్యాఖ్యానించారు.

# పదేళ్ల జైలు.. రూ.10కోట్ల జరిమానా

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ప్రతిష్ఠపైనా ప్రభావం చూపుతుంది అని వ్యాఖ్యానించారు. యువత మనసు గెలుచుకోవాలంటే కెమెరా కోణాలను మార్చడం కాదని, ప్రధాని తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. విద్యార్థులు ఉగ్రవాదులు కాదని, వారి గొంతును అణచివేసే హక్కు ప్రభుత్వానికి లేదని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ మాత్రమే కాకుండా దేశ ప్రజలంతా సమాధానం కోరుతున్నారని తెలిపారు.

### ప్రతిపక్షాలది ఎంపిక చేసిన ఆగ్రహం: బీజేపీ

బీజేపీ ఎంపీ బాన్సురీ స్వరాజ్ బిల్లుకు మద్దతు తెలుపుతూ ప్రతిపక్షాలపై విమర్శలు చేశారు. పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాలు ఎంపిక చేసిన ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. 2014 తర్వాతే పేపర్ లీక్‌లు ప్రారంభమయ్యాయన్న వాదన సరికాదని అన్నారు. పరీక్షల వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని, తాజా సవరణలు నేరస్తులకు వేగంగా శిక్షలు పడేలా చేస్తాయని పేర్కొన్నారు.

### శిక్షలు పెంచితే సరిపోదు: కాంగ్రెస్

కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. ఇప్పటికే చట్టం ఉన్నప్పటికీ పేపర్ లీక్‌లు కొనసాగుతున్నాయని, అందువల్ల ఆ చట్టం విఫలమైందని విమర్శించారు. కేవలం శిక్షలు పెంచడం ద్వారా సమస్య పరిష్కారం కాదని, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు అవసరమని అన్నారు. విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.

### నీట్‌ను రద్దు చేయాలి: డీఎంకే

డీఎంకే ఎంపీ దయానిధి మారన్ నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ నిరోధక చట్ట సవరణలు వైద్య ప్రవేశ పరీక్షలో ఉన్న ప్రాథమిక సమస్యలను పరిష్కరించలేవని అన్నారు. ఒకే దేశం.. ఒకే పరీక్ష విధానం సరైనది కాదని, దేశ వైవిధ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

### ఏడాదిలో పలుమార్లు నీట్ నిర్వహించాలి: టీడీపీ

టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నీట్–యూజీ పరీక్షను ఏడాదికి ఒక్కసారి కాకుండా పలుమార్లు నిర్వహించే విధంగా మార్పులు చేయాలని సూచించారు. పరీక్ష రోజు అనుకోని పరిస్థితులు ఎదురైన విద్యార్థులకు మరో అవకాశం లభించేలా వ్యవస్థను రూపొందించాలని కోరారు.

### బిల్లుకు మద్దతు.. కేంద్రంపై టీఎంసీ విమర్శలు

టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ బిల్లుకు మద్దతు ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. గత 12 ఏళ్లలో జరిగిన వైఫల్యాలను ఈ చట్టం చెరిపివేయలేదని అన్నారు. న్యాయం కోసం వచ్చిన విద్యార్థులకు బారికేడ్లు, లాఠీలు ఎదురయ్యాయని, లక్షలాది మంది యువత కలలు దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. బిల్లుపై చర్చ కొనసాగింది.

## రేపిస్టులను సమర్థించే వ్యక్తికి విద్యాశాఖ

### ప్రహ్లాద్ జోషిపై మండిపడ్డ రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రహ్లాద్ జోషి అత్యంత నీచమైన ప్రవర్తన కలిగిన వ్యక్తి అంటూ రాహుల్ మండిపడ్డారు. రేపిస్టులను ఆయన రక్షిస్తున్నారని ఆరోపించారు. మంగళవారం పార్లమెంట్ బయట రాహుల్ గాంధీ వూడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. 'యువత విద్యావ్యవస్థపై నిరసనలు తెలుపుతోంది. చాలా మంది అమ్మాయిలు ఆందోళనలు చేస్తున్నారు. పోలీసులు వారిపై లాఠీఛార్జ్ చేశారు. అంతటితో ఆగకుండా.. రేపిస్టులను సమర్థించే ఓ వ్యక్తిని బీజేపీ విద్యాశాఖ మంత్రిని చేసింది. ఆయన అత్యంత నీచమైన వ్యక్తి. రేపిస్టులకు రక్షణ కావాలని చెప్పే వ్యక్తి కంటే మించిన నీచమైన వ్యక్తి మరొకరు ఉండరు. అలాంటి వ్యక్తి భారతదేశ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు' అని వ్యాఖ్యానించారు. బిల్కిస్ బానో గ్యాంగ్‌రేప్ సులో దోషుల శిక్షా కాలాన్ని తగ్గించి, విడుదల చేయడాన్ని గతంలో ప్రహ్లాద్ జోషి సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు.

# నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ
- విద్య, పరిశుభ్రత, మౌలిక వసతులపై సమీక్ష



ప్రజానావ, ఆలేరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శిం చిన ఆయన పాఠశాల నిర్వహణను సమగ్రంగా పరిశీలిం చారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరును ఎఫ్ఆర్ఎస్ విధానం ద్వారా పరిశీలించి, ఉపాధ్యా యులందరూ విధులకు హాజరయ్యారా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందుతున్నదా అని సంబంధిత అధికారు లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి సరఫరా, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మరుగు దొడ్లను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. తొమ్మిదో తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహిం చారు. అలాగే పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకు న్నారు. ప్రతిరోజూ క్రీడా తరగతులు నిర్వహిస్తున్నారా, వారికి ఇష్టమైన క్రీడలు ఏవో అడిగి తెలుసుకుని, విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నారా, ఏయే అంశాలపై శిక్షణ ఇస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పిస్తూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ అందించాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, తరగతుల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆకుల వేణుగోపాల్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కరుణాకర్, రవీందర్, శ్వేత, శ్రీధర్, లక్ష్మణ్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జీవో 36తో కాదు.. నిధుల విడుదలతోనే
# ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించాలి

- మాజీ మంత్రి జోగు రామన్న
- కాంగ్రెస్, బీజేపీ క్రెడిట్ రాజకీయాలు మానుకోవాలని హితవు
- రూ.2,278 కోట్లు విడుదల చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిక



ప్రజానావ, ఆదిలాబాద్: ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.36ను స్వాగతిస్తున్నప్పటికీ, కేవలం జీవో విడుదల చేసి ప్రచారంతో సరిపెట్టకుండా వెంటనే రూ.2,278 కోట్ల నిధులు విడుదల చేసి నిర్మాణ పనులను ప్రారంభించాలని మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎయిర్‌పోర్టు పేరుతో క్రెడిట్ రాజకీయాలు మానుకోవాలని సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండానే తానే తీసుకొచ్చానని స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ చెప్పుకోవడం హాస్యాస్పదమని జోగు రామన్న విమర్శించారు. కేంద్ర ప్రతినిధి అయిన ఎంపీ గోడం నగేష్ కేంద్ర ప్రభుత్వ పాత్రను విస్మరించడం, ఎమ్మెల్యే కూడా అదే తరహాలో వ్యవహరించడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.250 కోట్ల రాయితీలు కల్పిస్తే, కేంద్ర భారీ పరిశ్రమల శాఖతో పాటు సీసీఐ సీఎండీ సంజయ్ బంగా కూడా పరిశ్రమను పునఃప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. భారీ నిధులు తెస్తున్నామని చెప్పుకునే ఎమ్మెల్యే, తమ డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో ఆ రూ.250 కోట్లు ఎందుకు ఇప్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. అలాగే సీసీఐ పునఃప్రారంభంపై ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీశారు. ఆదిలాబాద్ అభివృద్ధి పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తయిన చనాక – కొరటా బ్యారేజ్ మిగిలిన పనులను రెండున్నరేళ్లుగా ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభానికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతు న్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించేందు కే హుటాహుటిన జీవో 36ను తీసుకొచ్చారని ఆరోపించారు. జీవోకే పరిమితమై నిధులు విడుదల చేయకుండా ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్ అభివృద్ధికి రూ.6,070 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఐటీ టవర్, బీఎస్సీ నర్సింగ్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, ఇండోర్ స్టేడియం, జైనథ్ సబ్‌స్టేషన్, మినీ స్టేడియం, బీసీ, మైనార్టీ గురుకులాలు, రైల్వే అండర్‌బ్రిడ్జి, ఓవర్‌బ్రిడ్జి, కలెక్టరేట్ కార్యాలయం తదితర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను తమ ఖాతాలో వేసుకోవడం మానుకుని, స్థానిక ఎమ్మెల్యేగా కొత్తగా తీసుకొచ్చిన నిధులు, అభివృద్ధి పనులు ఏమిటో ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పరిస్థితి సొమ్ము ఒకరిది – సోకు మరొకరిది అన్నట్లుగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో విజ్జగిరి నారాయణ, యూనిస్ అక్బాని, మెట్టు ప్రహ్లాద్, చందాల రాజన్న, సాజితుద్దీన్, బట్టు సతీష్, కుమ్రా రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- గడువులోగా అర్హులందరి పేర్లు నమోదు చేయాలి
- ఫిల్మ్‌నగర్ కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే దానం నాగేందర్ సమీక్ష

ప్రజానావ, ఖైరతాబాద్: ఫిల్మ్‌నగర్ డివిజన్‌లో ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ నాయకులు, బీఎల్‌ఏలకు సూచించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో తన నివాసంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువుకు మరో ఐదు రోజులే మిగిలి ఉన్నందున ప్రతి బీఎల్ఏ బాధ్యతగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రోజువారీ కూలీ పనులకు వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి బస్తీలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, దరఖాస్తులను అక్కడికక్కడే నింపించి సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా మిగలకుండా పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి నర్సింగ్‌రావు, ఆకుల రాజు, కాటూరి రమేష్, నాగేశ్ సాగర్, మహ్మద్ ఘనీ, రామకృష్ణారెడ్డి తదితరులు, పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త రాజకీయ పార్టీగా తెలంగాణ ఎండ్రిన్ పార్టీ

- సీజేపీ స్ఫూర్తితో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించిన నిరుద్యోగ జేసీసీ
- ఉద్యోగం మా హక్కు.. న్యాయం మా లక్ష్యం నినాదంతో ప్రజల్లోకి
- త్వరలోనే ఈసీ వద్ద పార్టీ పేరు నమోదు
- ఓయూ వేదికగా డిమాండ్లు ప్రకటించిన నేతలు




ప్రజానావ, హైదరాబాద్: దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా నిలిచిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) స్ఫూర్తితో తెలంగాణలోని నిరుద్యోగ యువత కొత్త రాజకీయ పార్టీని ప్రకటించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ వేదికగా మంగళ వారం తెలంగాణ ఎండ్రిన్ పార్టీ (టీఈపీ) ఆవిర్భావా న్ని ప్రకటించిన పార్టీ నాయకులు, త్వరలోనే ఎన్నికల సంఘం వద్ద పార్టీ పేరు నమోదు చేసి అధికారిక కార్యకలాపాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. నిరుద్యోగ యువజన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో పార్టీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా, నిర్ణీత కాలపట్టిక ప్రకారం భర్తీ చేయించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగం మా హక్కు.. న్యాయం మా లక్ష్యం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు కాశీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది ఉద్యోగాల క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు 20 వేల పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4 నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు పారదర్శకంగా, నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టేలా ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు

## తుది దశకు చేరుకుంటున్న సర్

**డిజిటలైజేషన్ ప్రక్రియలో ఆలస్యం**

ప్రజానావ, హైదరాబాద్ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం గడువు సమీపిస్తుం డగా ఇంకా స్పందించాల్సిన ఓటర్లు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. మిగిలిపోయిన వారి అడ్రస్లను తెలుసుకోవడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నా రు. అధికారులు, సిబ్బందితో సహా అందరూ ఎన్యు మరేషన్ పత్రాల స్వీకరణపై దృష్టి ంద్రీకరించారు. గతంతో పోలిస్తే కొంత పరిస్థితి మెరుగ్గా కనిపిస్తు న్నప్పటికీ.. ఇంకా ఎన్యుమరేషన్ పత్రాలు ఇవ్వాల్సి న వారు అధికంగానే ఉండటం గమనర్హం.వాటి అందజేతకు కొందరు నిరాకరిస్తుండగా.. మరికొం దరు అందుబాటులో లేకపోవడంతో డిజిటలైజేషన్ ఆశించిన స్థాయిలో ముందుకు కదలడం లేదు. ఇంటి అడ్రసులు మారిన వారు డా అధిక సంఖ్యలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి సమాచా రం అందించి ఎన్యుమరేషన్ పత్రం అందజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సర్ పక్రియ ఆగస్టు 3వ తేదీన ముగుస్తుంది. వలం వారం రోజులు మాత్రమే మిగిలి ఉంది.

## అవినీతిపరులపై ఏసీబీ ఉక్కుపాదం

**రెండు నెలల్లో పది అక్రమాస్తుల సులు నమోదు**

ప్రజానావ, హైదరాబాద్ : అవినీతిపై తెలంగాణ ఏసీబీ ఉక్కుపాదం మోపుతుందని, అవినీతిపై రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తామని ఏసీబీ డీజీ చారు సిన్హా స్పష్టం చేశారు. ఏప్రిల్ 1 నుంచి జూన్ 30, వర తెలంగాణ ఏసీబీ మొత్తం 10 ఆదాయానికి మించిన అక్రమాస్తుల సులు, 34 ట్రాప్ సులు, 23 ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డు స్థాయిలో సులు నమోదు చేసింది. 1983లో ఏసీబీ ప్రారం భమైన తర్వాత ఓ త్రైమాసికంలో ఇంత భారీ స్థాయి లో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో ఏసీబీ డీజీ చారు సిన్హా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి, నమోదైన సులు, ట్రాప్ ఆపరేషన్లు, దర్యాప్తు పురోగతి, నిందితులపై తీసుకుంటున్న చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా డీజీ చారు సిన్హా మాట్లాడు తూ..'అధికారుల సమష్టి కృషి, నిబద్ధత వల్లే ఈ రికా ర్డు సాధ్యమైంది. అవినీతిపై ఏమాత్రం రాజీ లేకుం డా మరింత వేగంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తులు కొనసాగించాలని అన్ని యూనిట్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. నిజాయితీ, ప్రజాసేవే ఏసీబీ ప్రధాన లక్ష్యం అని అన్నారు.

# పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ స్నేహ శబరీష్
- ప్రతిష్ఠాత్మక విద్యా ప్రాజెక్టుల పురోగతిపై క్షేత్రస్థాయిలో తనిఖీ
- విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడమే లక్ష్యం



ప్రజానావ, గూడూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఎర్రకుంట తండా, బొద్దుగొండలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా పాఠశాలల పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన రెసిడెన్షియల్ విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించిందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి చొప్పున రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. జిల్లాలో మంజూరైన పాఠశాలల నిర్మాణా నికి ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున నిధులు కేటాయించి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రతి పాఠశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందించడంతో పాటు సుమారు 2,560 మంది విద్యార్థులకు వసతి, విద్య కల్పించేలా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, గ్రంథాల యం, క్రీడా మైదానాలు, హాస్టళ్లు, భోజనశాలలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. మొదటి దశలో బాలికల పాఠశాలలకు అధిక ప్రాధా న్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసం స్థల స్థాయిలో నాణ్యమైన విద్య అందించడంతో పాటు పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెట్టిందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఈడబ్ల్యూసీ ఇంజనీర్ అరుణ్ కుమార్, గూడూరు డిప్యూటీ తహసీల్దార్ కోమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**పజావాణిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



ప్రజానావ హైదరాబాద్ : ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమ స్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 2ఃఊఖ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యా యం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను డా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

- కలెక్టర్ హైమావతి
- ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు, మిల్లెట్ పంటల సాగుపై దృష్టి పెట్టాలి



ప్రజానావ, సిద్దిపేట: ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆగస్టు చివరి వారం నుంచి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంట లను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. నంగునూరు మండలం నర్మేట రైతు వేదికలో హైదరాబాద్ నుంచి నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని రైతులతో కలిసి వీక్షించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల మార్పిడి, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల పరిరక్షణ, ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు సంప్రదాయంగా వరి సాగుకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో నీటి వినియోగం తక్కువగా ఉండే కందులు, పప్పుధాన్యాలు, రాగులు, సజ్జలు, కొర్రలు, ఇతర మిల్లెట్ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసర మయ్యే నీటితో ఐదు ఎకరాల ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, నంగునూరు ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, సర్పంచ్ స్వాతి, పీఏసీఎస్ చైర్మన్ కోలా రమేష్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లో
# నకిలీ ధృవీకరణ పత్రాల ముఠా గుట్టురట్టు

- నకిలీ సంతకాలు, రబ్బరు ముద్రలతో ప్రభుత్వ పథకాలలో అక్రమాలు
- ముగ్గురు అరెస్ట్.. కంప్యూటర్లు, మొబైళ్లు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం

ప్రజానావ, కామారెడ్డి: కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో నకిలీ ధృవీకరణ పత్రాలను సృష్టించి అక్రమంగా లబ్ధి పొందుతున్న ముఠాను కామారెడ్డి పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు, కంప్యూటర్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ రికార్డులతో పాటు ఇతర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల దుర్వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర హెచ్చరిం చారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆర్ఎంఓగా పనిచేస్తున్న డా. చందారి సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, డిజిటల్ రికార్డులను విశ్లేషించిన అనంతరం భిక్కనూర్‌లోని లహరి జిరాక్స్ అండ్ ఆన్‌లైన్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో తోడెంగల రాజా నరేందర్, తోడెంగల రాజలింగం తమ ఆన్‌లైన్ సేవా కేంద్రం ద్వారా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారి నుంచి పత్రాలు సేకరించి ఒక్కో దరఖాస్తుకు రూ.4,500 నుంచి రూ.5,000 వరకు వసూలు చేసినట్లు వెల్లడైంది. అనంతరం జిల్లా ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న బోయిని ప్రసాద్‌తో కుమ్మక్కై ప్రభుత్వ వైద్యాధికారుల పేర్లతో నకిలీ సంతకాలు, నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు ఉపయోగించి వయస్సు, మొదటి వివాహ ధృవీకరణ పత్రాలను తయారు చేసి, వాటిని అసలు ప్రభుత్వ పత్రాలుగా చూపిస్తూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి కంప్యూటర్ సీపీయూ, ఎల్‌సీడీ మానిటర్, కీబోర్డ్, మౌస్, మూడు మొబైల్ ఫోన్లు, నకిలీ అధికారిక రబ్బరు ముద్రలు, స్టాంప్ ప్యాడ్, నకిలీ సంతకాల కోసం ఉపయోగించిన పెన్నులు, కంప్యూటర్‌లో భద్రపరిచిన దరఖాస్తుల డిజిటల్ రికార్డులతో పాటు ఇతర నేర సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో అక్రమంగా సమర్పించిన దరఖాస్తుల సంఖ్య, ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టం, లబ్ధిదారుల వివరాలు, మరెవరైనా ఈ నేరంలో ప్రమేయం ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కేసును సాంకేతిక ఆధారాలతో ఛేదించిన డీఎస్పీ మధుసూదన్, టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి, దర్యాప్తు బృందాన్ని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు.

## పోచమ్మ ఆలయంలో దొంగల బీభత్సం

**బంగారు, వెండి ఆభరణాల చోరీ**

ప్రజానావ, రంగారెడ్డి : జిల్లాలోని గండిపేట్ మండ లం ఖానాపూర్ పోచమ్మ ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ప్రసిద్ధ పోచమ్మ తల్లి దేవాలయంలో అర్ధరాత్రి చొరబడిన దుండగులు.. గుడిని గుల్ల చేశారు. అమ్మవారి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు హుండీని దోచుకెళ్లారు. దోపిడీ విలువ సుమారు రూ.20 లక్షల పైనే ఉంటుందని అంచనా. ఆధారాలు దొరక్కుండా ఆలయంలోని సీసీ కెమెరాల డీవీఆర్ డా దుండగులు మాయం చేశారు. పక్కా పథకం ప్రకారం, ఆలయ రూట్ మ్యాప్‌పై అవగాహన ఉన్నవారే ఈ ఘాతు కానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నా యి. తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని ఆలయ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ్లస్ టీవ్‌తో దర్యాప్తు ప్రారంభించారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదుతో సు నమోదు చేసిన పోలీసులు.. దొంగల కోసం గాలింపు చేపట్టా రు. అమ్మవారి సొత్తును దోచుకెళ్లిన పాపాత్ములను వెంటనే పట్టుకోవాలని భక్తులు, గ్రామస్థుల డిమాండ్ చేస్తున్నారు.



# హైడ్రా దూకుడుకు హైకోర్టు కళ్లెం!

హైదరాబాద్‌లోని జలవనరుల రక్షణ, అక్రమార్కుల కబ్జాలోని ప్రభుత్వ స్థలాల సంరక్షణ పేరుతో ప్రభుత్వం గతేడాది జులైలో జీవో 99 ద్వారా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఫోర్స్–హైడ్రాను ఏర్పాటు చేసింది. ఈ ఏడాది కాలంలో పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులను కాపాడిందనడంలో సందేహం లేదు. అయితే హైడ్రా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, నోటీసులు లేకుండా ల్చివేతలు చేపట్ట డం వంటి ఉల్లంఘనలు చెడ్డపేరు తెచ్చి పెట్టాయి.

కమిషనర్ రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. దీనిపై సమీక్షించుకోవడం, ఆత్మవిమర్శ చేయడం ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యంగా భావిం చాలి. పెద్దలను వదిలి పేదల ఇళ్లను లస్తున్నారన్న అపప్రథ రాగానే చర్య లు తీసుకుని ఉంటే ఇంతటి అపప్రథ వచ్చేది కాదు. కానీ సీఎం రేవంత్ పదేపదే హైడ్రాను సమర్థిస్తూ వచ్చారు. అయితే హైడ్రా వల్ల మంచి పనులు జరగలేదని చెప్పడానికి లేదు. ప్రభుత్వ భూముల కబ్జా, చెరువుల కబ్జాను తొలగించడం వంటి చర్యలను ప్రజలు సమర్థిస్తూ వస్తూనే ఉన్నారు. కానీ పేదలు వేసుకున్న గుడిసెలను ల్చడాన్ని ఎవరూ సమర్థిం చరు. పేదలకు గూడు కట్టివాలనుకున్నప్పుడు వారు ఉన్న ప్రాంతాలను వారి అప్పగించాలి. కానీ వారిని గూడులేని వారుగా చేయడం సరికాదు. హైదరాబాద్‌లోని జలవనరుల రక్షణ, అక్రమార్కుల కబ్జాలోని ప్రభుత్వ స్థలాల సంరక్షణ పేరుతో ప్రభుత్వం గతేడాది జులైలో జీవో 99 ద్వారా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఫోర్స్–హైడ్రాను ఏర్పాటు చేసింది. ఈ ఏడాది కాలంలో పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులను కాపాడిందనడంలో సందేహం లేదు. అయితే హైడ్రా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్ట డం వంటి ఉల్లంఘనలు చెడ్డపేరు తెచ్చి పెట్టాయి. చట్టప్రకారం, నిబంధనల మేరకు నడుచుకుని ఉంటే ఇంతగా హైకోర్టు చేత చివాట్లు తినాల్సిన పని వచ్చేది కాదు. హైడ్రా చేస్తున్న పనులపై దాఖలైన వివిధ పిటిషన్ల విచారణ సందర్భంగా హైకోర్ట్ వరుసగా మొట్టికాయలు వేస్తూనే ఉన్నది. తాజాగా హైడ్రా కమిషనర్ రంగ నాథ్‌ను తప్పించాలని హైకోర్టు చెప్పడం ప్రభుత్వాని చెంపపెట్టుగానే భావించాలి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారం ముందు నుంచీ వివాదాస్పదంగానే ఉన్నది. బుల్డోజర్లను ఉపయోగిస్తూ ప్రభుత్వం సాగిస్తున్న ల్చివేతల విషయంలో ఆయన తీరు పట్ల ప్రజా గ్రహం పెల్లుబుకుతున్నది. న్యాయస్థానాల ఉత్తర్వులను సైతం లెక్కచే యకుండా ఒంటెద్దు పోకడపట్ల విపక్షాలు, ప్రజాసంఘాలు విమర్శ లు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రంగనాథ్‌పై దాఖలైన 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తంచేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఆఫీస్ కోర్ట్ ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని, ఆయనను తప్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలకు ముందు డా రంగనాథ్ తీరు పట్ల హైకోర్ట్ పలుమార్లు మొట్టికాయలు వేసింది. ఇటీవలే ఆయన అరెస్ట్‌కు సైతం ఆదేశాలు ఇచ్చి, న్యాయవాదుల విజ్ఞప్తితో విరమించు కున్నది. హైడ్రా అరాచకాలు, రంగనాథ్ ఉల్లంఘనలపై హైకోర్ట్ చాలాసార్లు ఘాటుగానే స్పందించింది. హైడ్రా చర్యలు యుద్ధ పరిస్థితిని తలపించే చర్యలు అని అభివర్ణించింది. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీ చట్టాల ప్రకారం నమోదు చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ లేకపోవడాన్ని ధర్మాసనం గుర్తుచేసింది. హైడ్రా చర్యలు సరైన దిశలో లేవని న్యాయమూర్తి స్పష్టంచేశారు. 2025 ఫిబ్రవరి లోనూ జస్టిస్ లక్ష్మణ్ ధర్మాసనం మరింత తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ముత్తంగి గ్రామంలో ఓ షెడ్‌ను హైడ్రా ల్చివేసిన తీరును దొంగల ముఠా చర్యగా పోల్చింది. రాత్రిపూట రహస్యంగా ల్చివేతలు జరుగుతు న్నాయని, చట్టపరమైన పక్రియను పాటించకపోతే హైడ్రాను మూసివే యాల్సి ఉంటుందని హెచ్చరించింది. ముందస్తు సమాచారం లేకుండా సెలవు రోజుల్లో ఎందుకు ల్చివేతలకు పాల్పడుతున్నారని నిలదీసింది. హైడ్రా తీరుపై హైకోర్ట్ పదేపదే మొట్టికాయలు వేస్తున్నా, అధికారుల తీరును తప్పుబడుతున్నా ఆ సంస్థ యథేచ్ఛగానే వ్యవహరిస్తున్నది. దీనిపై ప్రభుత్వం డా జోక్యం చేసుకోక పోవడంతో హైకోర్టు ముందు దోషిగా న ఇలబడాల్సి వచ్చింది. లోతుకుంటలో హైడ్రా చేపట్టిన ల్చివేతల పర్వం పరాకాష్టగా చూడాలి. ఏవీ రంగనాథ్‌పై శాంత శ్రీరావ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవే ట్ లిమిటెడ్ దాఖలు చేసిన మూడో ధిక్కార పిటిషన్ విచారణ సందర్భం గా జూలై 21న కోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది. కూకట్‌పల్లిలోని 13.17 ఎకరాల విస్తీర్ణంలో కూల్చి వేసిన నిర్మాణాలను హైడ్రానే పునరుద్ధరిం చాలని జూన్‌లో హైకోర్ట్ తేల్చిచెప్పింది. హైడ్రా దుస్సాహసాన్ని న్యాయ స్థానం తీవ్రంగా ఖండిస్తున్న దని జస్టిస్ నాగేశ్ భీమపాక నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నాయని చెప్పినప్పటికీ రాత్రంతా కాల్చివేతలు జరుపడమేంటని నిలదీసింది. నిర్మాణాల పునరుద్ధరణకు అయ్యే ఖర్చును అధికారుల వ్యక్తిగత నిధుల నుంచి భరించాలని తేల్చిచెప్పింది. ఇది అరుదైన తీర్పు అని చెప్పవచ్చు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఓ వృద్ధుడికి చెందిన వ్యవసాయ భూమిలో చేసిన విధ్వంసాన్ని కూడా జస్టిస్ విజయసేన్‌రెడ్డి ధర్మాసనం తీవ్రంగా పరిగ ణించింది. రంగనాథ్‌ను అరెస్ట్ చేయాలని ఆదేశించింది. అడ్వట్ జనరల్ వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవడంతో ఆ ఆదేశాన్ని వెనక్కి తీసుకున్నది. రంగనాథ్ స్వయంగా కోర్టుకు హాజరు కావాలని తేల్చిచెప్పింది. అదే రోజు సాయంత్రం ఆరున్నర గంటలకు హైకోర్టులో విచారణకు రంగనాథ్ హాజరయ్యారు. అయితే ఆ తర్వాత డా హైడ్రా వ్యవహరించే తీరులో మార్పు రాలేదు. హైడ్రా చీఫ్ తానే ఒక చట్టంలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. అయితే, అడ్వట్ జనరల్ విజ్ఞప్తి మేరకు సైనిక సిబ్బంది మోహరింపు ఉత్తర్వులను కూడా హైకోర్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. జలవనరులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అంటూ హైడ్రా చెప్పుకొస్తున్నది. కానీ వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. హైడ్రా అంటే ఉదయం 4 గంటలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను ల్చివేసే సంస్థ అని పేరుమోసింది. కోర్ట్ ఉత్తర్వులను డా పట్టించుకోకుండా ధిక్కారణ ధోరణితో ప్రవర్తిస్తూ, ఆ ప్రవర్తననే విజయంగా ప్రచారం చేసుకొనే బృందంగా గుర్తింపు పొందింది.

రంగనాథ్‌ను అరెస్ట్ చేయాలని ఆదేశించింది. అడ్వట్ జనరల్ వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవడంతో ఆ ఆదేశాన్ని వెనక్కి తీసుకున్నది. రంగనాథ్ స్వయంగా కోర్టుకు హాజరు కావాలని తేల్చిచెప్పింది. అదే రోజు సాయంత్రం ఆరున్నర గంటలకు హైకోర్టులో విచారణకు రంగనాథ్ హాజరయ్యారు. అయితే ఆ తర్వాత డా హైడ్రా వ్యవహరించే తీరులో మార్పు రాలేదు. హైడ్రా చీఫ్ తానే ఒక చట్టంలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది.

EDITORIAL

## రుణ రికవరీ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలి

- అదనపు కలెక్టర్ డా. పీ. శ్రీజ
- స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సమన్వయంతో నూరు శాతం రికవరీకి కృషి చేయాలి
- మన స్త్రీ నిధి యాప్ ద్వారానే రికవరీలు నిర్వహించాలని ఆదేశం

**ప్రజానావ, ఖమ్మం:** మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా సకాలంలో రుణాలు అందించడంతో పాటు రుణాల రికవరీని నూరు శాతం సాధించే దిశగా స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి కమిటీ సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని రుణాల పంపిణీ, రికవరీ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిబ్బంది మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా పరస్పరం సహకరించుకుంటూ మహిళా సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. రుణాల పంపిణీ, రికవరీలో వెనుకబడిన సిబ్బంది పనితీరును సమీక్షించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. వచ్చే నెల నాటికి రికవరీ శాతం తప్పనిసరిగా 60 శాతానికి చేరుకోవాలని, తదుపరి సమీక్షా సమావేశంలో పురోగతిని స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు. స్త్రీ నిధి రుణాల రికవరీ ప్రక్రియను మరింత పారదర్శ కంగా, వేగవంతంగా నిర్వహించేందుకు, నిధుల దుర్వినియోగానికి తావు లేకుండా పూర్తిస్థాయిలో మన స్త్రీ నిధి యాప్ ద్వారానే రికవరీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలికి యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకోసం పట్టణాల్లో వార్డుల వారీగా, గ్రామాల్లో గ్రామ సంఘాల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళల మొబైల్ ఫోన్లలో యాప్ డౌన్‌లోడ్ చేయించి, రికవరీ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ వివరించాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామ సంఘాల్లో స్త్రీ నిధి రికవరీ నిధులను స్వప్రయోజనాలకు వినియోగిస్తూ దుర్వినియోగానికి పాల్పడిన వీఓఏలపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు అవసరమైన రికార్డులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ జి. రవీందర్ నాయక్, మెప్మా డీఎంసీ, ఏడీఎంసీ, టీఎంసీలు, ఐదు టీఎల్ఎఫ్‌ల మెప్మా సిబ్బంది, 20 మండలాల ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం వైపు కృష్ణమ్మ పరుగులు

- జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద
- ప్రాజెక్టుకు 18 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- దిగువకు 30 వేల క్యూసెక్కుల నీటి విడుదల

**ప్రజానావ, గద్వాల:** మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో కృష్ణానదిలో ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి నీటి విడుదల కొనసాగుతుండడంతో తెలంగాణలోని ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూనే దిగువకు నీటిని విడుదల చేస్తుండటంతో కృష్ణమ్మ శ్రీశైలం వైపు పరుగులు తీస్తోంది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం జూరాల ప్రాజెక్టుకు 18 వేల క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 318.516 మీటర్లు కాగా ప్రస్తుతం 318 మీటర్ల వద్ద ఉంది. మొత్తం 9.657 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులో ప్రస్తుతం 4.904 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ, దిగువ జలవిద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 30 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే నెట్టెంపాడు ప్రాజెక్టుకు 750 క్యూసెక్కులు, భీమా–1కు 1,300 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 630 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నీలం సంజీవరెడ్డి (శ్రీశైలం) జలాశయానికి మంగళవారం సాయంత్రం వరకు ఎలాంటి ఇన్‌ఫ్లో నమోదు కాలేదు. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 820.60 అడుగుల వద్ద ఉంది. మొత్తం 215.8070 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్న ఈ జలాశయంలో ప్రస్తుతం 41.2794 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఆల్మట్టి జలాశయానికి సంబంధించి మంగళవారం ఉదయం 8 గంటలకు విడుదల చేసిన వివరాల ప్రకారం ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 519.60 మీటర్లు కాగా ప్రస్తుతం 519.30 మీటర్లుగా నమోదైంది. మొత్తం 117.883 టీఎంసీల సామర్థ్యానికి ప్రస్తుతం 100.263 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత 24 గంటల్లో 55,685 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదుకాగా, 21,113 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. నారాయణపూర్ జలాశయానికి గత 24 గంటల్లో 21,245 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, 17,431 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు గరిష్ఠ నిల్వ సామర్థ్యం 33.07 టీఎంసీలు కాగా ప్రస్తుతం 18.31 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ జలాశయాల నుంచి, ముఖ్యంగా ఉజ్జయిని ప్రాజెక్టు నుంచి నీటి విడుదల కొనసాగుతున్న నేపథ్యంలో ఒకటి, రెండు రోజుల్లో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

## రిజిస్టర్‌లో సంతకం చేసి ఇంటికి వెళ్లడమేంటి?

- ఉపాధ్యాయులపై కలెక్టర్ హైమావతి ఆగ్రహం
- జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆకస్మిక తనిఖీ
- ఉపాధ్యాయుల పనితీరుపై విచారణకు ఆదేశం



**ప్రజానావ, సిద్దిపేట:** ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా నైతిక విలువలు, బాధ్యతలు, వృత్తిపరమైన ప్రమాణాలను కచ్చితంగా అనుస రించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఆమె ఉపాధ్యాయుల హాజరు, బోధన, పాఠశాల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, రిజిస్టర్‌లో సంతకం చేసి మధ్యాహ్నానికే పలువురు ఉపాధ్యాయులు ఇంటికి వెళ్లడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది ప్రతిరోజూ జరుగుతోందా అంటూ ప్రధానోపాధ్యాయుడిని ప్రశ్నించారు. అనంతరం టీచర్ డైరీలను పరిశీలిస్తూ వాటిని సక్రమంగా నిర్వహించకుండానే విధులు నిర్వర్తించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, పాఠాలు సక్ర మంగా బోధిస్తున్నారా అనే అంశంపై ఆరా తీశారు. ప్రధానో పాధ్యాయుడి సూచనలను పట్టించుకోకుండా కొందరు ఉపాధ్యాయులు, సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కు ఫోన్ చేసిన కలెక్టర్, పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాం శాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని ఆదేశించారు. డీఈవో సూచన మేరకు పాఠశాలకు చేరుకున్న సెక్టోరియల్ అధికారి రామస్వామికి విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి బోధన, ఉపాధ్యాయుల పనితీరు, టీచర్ డైరీలు, లెసన్ ప్లాన్‌లపై మరో ఇద్దరు అధికారులతో కలిసి పూర్తి స్థాయి విచారణ జరిపి సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు తమ వృత్తి విలువలు, వృత్తి ధర్మాన్ని కాపాడాలని, విధుల్లో అశ్రద్ధ అంటే విద్యార్థుల విద్య, భద్రత, పాఠశాల నిర్వహణతో పాటు అధికారిక బాధ్యతలను నిర్లక్ష్యం చేయడమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా పాఠాలు బోధించాలని, నాణ్యమైన బోధన ద్వారా విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యాలు, మంచి విలువలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలని, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యంతో సమన్వయంగా పనిచేయాలని, కొత్త బోధనా పద్ధతులను నేర్చుకుంటూ వృత్తి నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ హైమావతి ఉపాధ్యాయులకు సూచించారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటిని ఆదా చేసి ఆదాయం పెంచుకోవాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి

**ప్రజానావ, యాదాద్రి భువనగిరి:** మారుతు న్న వాతావరణ పరిస్థితులు, తగ్గిన వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచు కోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రైతులకు సూచించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని క్లస్టర్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో జొన్నలు, పెసలు, మినుములు, కంది, ఆముదం, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, శాస్త్రీయ సూచనల మేరకు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన ప్రైవేట్ పాఠశాల బస్సు

- తృటిలో తప్పిన ప్రమాదం




**ప్రజానావ, వటపల్లి:** మండల పరిధిలోని ఉసిరికపల్లి శివారులో ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న బురదలోకి దూసు కెళ్లిన ఘటన మంగళ వారం చోటుచేసుకుంది. డ్రైవర్ అప్రమ త్తంగా వ్యవహరిం చడంతో విద్యార్థులంతా సురక్షి తంగా బయట పడగా, తృటిలో పెను ప్రమాదం తప్పింది. తల్లిదండ్రు లు తెలిపిన వివరా ల ప్రకారం వటపల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు ఉదయం నిర్జప్ల గ్రామానికి వెళ్లి సుమారు 20 మంది విద్యార్థులను ఎక్కించుకుని పాఠశాలకు బయలుదేరింది. ఉసిరికపల్లి శివారుకు చేరుకోగానే బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కనున్న బురదలోకి వెళ్లింది. దీంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేసి విద్యార్థులందరినీ సురక్షితంగా కిందికి దించడంతో ప్రమాదం తప్పింది. ఘటన విషయం తెలుసుకున్న తల్లిదం డ్రులు పాఠశాలకు చేరుకుని ప్రిన్సిపల్ షేక్ అహ్మద్‌ను నిలదీశారు. ఈ ఘటనపై మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) రంజిత్‌కుమార్‌ను వివరణ కోరగా, పది రోజుల క్రితమే పాఠశాల యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినప్పటికీ సంబంధిత ధ్రువపత్రాలు లేకుండానే బస్సులను నడుపుతున్నట్లు వెల్లడించారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్
- ఖమ్మం ఆర్టీఏ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా




**ప్రజానావ, ఖమ్మం:** ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ మోటార్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా గౌరవాధ్యక్షుడు పగడాల మల్లేష్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీఏ కార్యాలయం ఎదుట నిర్వహిం చిన ధర్నాలో వారు మాట్లాడారు. ఆర్టీసీ తర్వాత అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే రవాణా వ్యవస్థ ఆటో రంగమేనని, ప్రభుత్వంపై ఆధారపడకుండా అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసిన వేలాది మంది కార్మికులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు రవాణా సేవలు అందిస్తున్నారని తెలిపారు. అలాంటి ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని గత మూడు దశాబ్దాలుగా ఉద్యమం కొనసాగుతున్నా ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటినా ఆటో కార్మికుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మికుల ఉపాధి తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. ఆటో కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, రూ.12 వేల ఆర్థిక సాయాన్ని విడుదల చేయాలని, పట్టణాలు, నగరాల్లో ఆటో స్టాండ్లను ఏర్పాటు చేసి తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి షెడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లను వెంటనే నెరవేర్చక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రావుల శ్రీనివా సరావు, ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు టేకుమట్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి షేక్ రఫీ, కోశాధికారి ఆరెంపుల సతీష్, జిల్లా కమిటీ సభ్యులు మీనుగుల నాగేశ్వరరావు, మేళ్లచెరువు గురవయ్య, రామకృష్ణ, మహేష్, పగడాల మన్మథరావు, మేనయ్య, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి యువకుడి మృతి

### వివాహం కావడంలేదని మనస్థాపంతో ఆత్మహత్య

**ప్రజానావ, సిద్దిపేట :** సిద్దిపేట పట్టణంలో వివాహం కావడం లేదనే మనస్తాపంతో ఓ యువకుడు చెరువులో దూకి ప్రాణాలు కోల్పోయిన ఘటన విషాదం నింపింది. సిద్దిపేట వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నాసర్‌పురా వీధికి చెందిన మిద్దె చందు (30) ఎడమ కన్నులో పూత ఉండటంతో వివాహ సంబంధాలు రావడం లేదని తీవ్ర మనస్తాపానికి గురయ్యేవాడు. ఆదివారం పండుగ సందర్భంగా ఇంట్లో మద్యం సేవించిన చందు, అదే రాత్రి కోమటిచెరువు వద్దకు వెళ్లి తన వరుస సోదరుడికి తన లొకేషన్‌ను పంపించాడు. తాను తిరిగి ఇంటికి వస్తాడని కుటుంబ సభ్యులు భావించారు. అయితే మరుసటి ఉదయం కూడా ఇంటికి రాకపోవడంతో అతను పంపిన లొకేషన్ వద్దకు వెళ్లి చూడగా చెరువు ఒడ్డున చెప్పులు కనిపించాయి. దీంతో గజ ఈతగాళ్ల సహాయంతో చెరువులో గాలింపు చేపట్టగా చందు మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి తండ్రి ఉప్పలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కృష్ణానదిలో మరపడవల ప్రయాణాలకు తాత్కాలిక బ్రేక్

**ప్రజానావ, కొల్లాపూర్:** కృష్ణానదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో కొల్లాపూర్‌లోని సోమశిల నుంచి సప్తనదుల సంగమేశ్వర క్షేత్రం వరకు మరపడవల ద్వారా నిర్వహిస్తున్న ప్రయాణాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నర్సింహ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు భక్తులు, పర్యాటకుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. వరద ఉధృతి కొనసాగుతున్నందున భక్తులు, పర్యాటకులు ప్రస్తుతం సంగమేశ్వర క్షేత్ర దర్శనం కోసం సోమశిలకు రావద్దని సూచించారు. పరిస్థి తులు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాతనే మరపడ వల రాకపోకలను పునఃప్రారంభిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా, కృష్ణానదిలో మరపడవల ప్రయాణా లకు ఆంధ్రప్రదేశ్ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని సోమశిల ఘాట్ సభ్యుడు, మాజీ సర్పంచ్ తెలుగు వెంకటస్వామి ఆరోపించారు. పర్యాటకశాఖకు చెందిన స్పీడ్‌బోట్లు మాత్రం నదిలో తిరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఘాట్ ద్వారా అనేక మంది మత్స్యకా రులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు.




## జీడీకే 1, 3 ఇంక్లైన్‌లలో విద్యుత్ భద్రతా వ్యవస్థలపై డీడీఎంఎస్ క్షుణ్ణ తనిఖీ

- విద్యుత్ పరికరాలు, రక్షణ వ్యవస్థలు, నిర్వహణ ప్రమాణాలపై సమగ్ర పరిశీలన
- భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచనలు

**ప్రజానావ, రామగుండం:** రామగుండం ఏరియా–1 పరిధిలోని జీడీకే నెం.1, 3 ఇంక్లైన్ గనుల్లో ఎస్‌సీజెడ్ హైదరాబాద్ డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి విద్యుత్ భద్రతా వ్యవస్థలపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గనిలో అమలులో ఉన్న విద్యుత్ భద్రతా ప్రమాణాలు, విద్యుత్ పరికరాల నిర్వహణ, నాణ్యత ప్రమాణాలు, గని కార్యకలాపాలకు అనుసంధానమైన విద్యుత్ వ్యవస్థలను పరిశీలించిన ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్ హౌస్, ఇండోర్ స్విచ్ స్టేషన్, అవుట్‌డోర్ సబ్‌స్టేషన్లను సందర్శించి విద్యుత్ పరికరాల నిర్వహణ తీరు, భద్రతా ప్రమాణాలు, రక్షణ వ్యవస్థలు, ప్రమాద నివారణ చర్యలు, నిర్వహణ రికార్డులు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధివిధానాలను సమగ్రంగా సమీక్షించారు. గనుల్లో విద్యుత్ సంబంధిత ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు ప్రతి విద్యుత్ పరికరాన్ని నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థల పనితీరు ఎప్పటికప్పుడు సమర్థవంతంగా ఉండేలా చూడడంతో పాటు సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రమాద నివారణ చర్యలు, రెగ్యులర్ ఇన్‌స్పెక్షన్లు, నిర్వహణ పనులను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ఈ తనిఖీల్లో జీడీకే–1 ఏజెంట్ ఎల్. రమేష్, డీజీఎం (సేఫ్టీ) ఈ అండ్ ఎం పి. రమేష్, మైన్ మేనేజర్ సుధీర్ జక్కుల్వార్, సేఫ్టీ ఆఫీసర్ జి. మహేష్, పిట్ ఇంజనీర్ పి. శేఖర్, ఏఈ (ఈ అండ్ ఎం) ఎం. క్రాంతి, సర్వే ఆఫీసర్ ఐ. శ్రీనివాసు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ (ఎలక్ట్రికల్) ఈ. సంపత్ పాల్గొని గనిలో అమలులో ఉన్న విద్యుత్ భద్రతా చర్యలు, నిర్వహణ విధానాలను డీడీఎంఎస్ అధికారులకు వివరించారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం

- ‘సర్’పై అప్రమత్తంగా ఉండి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించే విధంగా పనిచేయాలి
- బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు



**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ పట్టణ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు నుండి 28వ వార్డు వరకు ఉన్న పోలింగ్ బూత్ ఏజెంట్లకు, సభ్యులకు మంగళవారం సర్ కార్యక్రమంపై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ చల్మెడ లక్ష్మి నరసింహారావు గారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. ఆగస్టు3వ తేదీతో గడువు ముగుస్తుందని, గడువు తేదీలోపు అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవెల్ ఏజెంట్లు కష్టపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ‘వన్ భారత్–వన్ స్పిరిట్’ థీమ్‌తో క్రీడా పోటీలు



**ప్రజానావ, మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఓ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో ‘వన్ భారత్–వన్ స్పిరిట్’ థీమ్‌తో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల కోసం క్రీడా పోటీలను ప్రారంభించారు. మంగళవారం ప్రారంభమైన ఈ పోటీలు ఆగస్టు 3 వరకు కొనసాగనున్నాయి. మంథని మండలంలోని 12 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. చెస్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, క్యారమ్స్, క్రికెట్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రజలను క్రీడలతో మరింత అనుసంధానం చేసి సామాజిక అభివృద్ధికి తోడ్పడటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# నెరేళ్ల దాష్టీకం మనం సిగ్గుతో తలదించుకునే సంఘటన

- రేవంత్‌రెడ్డి, బండి సంజయ్, కేటీఆర్‌లు బాధితులకు ఎందుకు న్యాయం చేస్తలేరు
- దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు, ధనదాహంతో ప్రాణాలు తీసిన బడా బాబులకు ఎందుకు శిక్ష పడలేదు?
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూపాయి అందలేదు.. వారికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి
- జాతీయ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ ఏమైందో బండి సంజయ్ చెప్పాలి? రిపోర్టు కోసం పోరాటం చేస్తాం
- ఈ ఘటనపై రాజకీయాలు మాని అన్ని పార్టీలు మానవత్వంతో బాధితులను ఆదుకోవాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్
- నెరేళ్ల ఘటనలో చనిపోయిన గంధం గోపాల్ కుటుంబ సభ్యులకు పరామర్శ






**ప్రజానావ, సిరిసిల్ల :** నెరేళ్ల సంఘటన మనందరం సిగ్గుతో తలదించుకునే సంఘటన. ఈ ఘటన జరిగినప్పుడు ఉన్న ప్రభుత్వంలోని కుటుంబంలో నేను కూడా సభ్యురాలినే. అందుకు సిగ్గుతో తలదించుకుంటూ మీ అందరినీ క్షమాపణ అడుగుతున్నానని టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నెరేళ్ల గ్రామంలో కవిత పర్యటించారు. గత ప్రభుత్వంలో ఇసుక మాఫియా కారణంగా అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో థర్డ్ డిగ్రీకి గురై అనారోగ్యానికి పాలై ఇటీవల మృతి చెందిన గంధం గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి టిఆర్ఎస్ చీఫ్ కవిత నెరేళ్ల కు వచ్చారు. 8 మంది నెరేళ్ల బాధితులలో ఒకరైన గంధం గోపాల్ పోలీసుల దాస్టికానికి బలై ఇటీవల మృత్యువాతకు గురైన విషయం తెలిసిందే. గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం కవిత మాట్లాడుతూ తెలంగాణ వస్తే మన జీవితాలు బాగుడతాయని అందరం కొట్లాడి స్వరాష్ట్రం సాధించుకున్నా మని, ఇసుక మాఫియాలో కొందరి ధన దాహం కోసం ఎంతో మంది ప్రాణాలు కోల్పోయాలా చేశారని, ఇసుక లారీల కారణంగా ఒక బిడ్డ ప్రాణం పోతే ఇక్కడి ప్రజలు ఆందోళన చేశారని, దానికే వాళ్లపై పోలీసులు దాష్టీకం చేశారని, ఐదు రోజుల పాటు 8 మందిని ఇష్టానుసారంగా కొట్టారని, థర్డ్ డిగ్రీతో పడిన దెబ్బలను చూసి జైలర్ కూడా వాళ్లను జైల్లోకి తీసుకోలేమని చెప్పే అంతగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను రేవంత్ రెడ్డిని, బండి సంజయ్ ని, కేటీఆర్ ను ప్రశ్నిస్తున్నానని? ఈ దాష్టీకానికి పాల్పడిన ఒక్క పోలీసుకైనా శిక్ష పడిందా? అని కవిత ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఏం చేస్తున్నాడు? బండి సంజయ్ కి ఏమైంది? జాతీయ ఎస్సీ కమిషన్ ను తీసుకొచ్చారు. కానీ దాని రిపోర్ట్ ఇప్పటికీ కూడా రాలేదు. ఏమైందో బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. ధన దాహం కోసం పేదల ప్రాణాలు తీసిన బడా బాబులకు ఒక్కరికైనా శిక్ష పడిందా అంటూ బాధితులను మేము ఏదో పరామర్శించేందుకు టూరిస్టుల మాదిరిగా ఇక్కడికి రాలేదని, కచ్చితంగా ఎస్సీ కమిషన్ రిపోర్ట్ కోసం పోరాటం చేస్తాం. అవసరమైతే నెరేళ్ల బాధితులతో కలిసి ఢిల్లీకి వెళ్తామని వెల్లడించారు. నెరేళ్ల బాధితుల పై దాష్టీకానికి పాల్పడిన ఎస్పీ పై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ చెప్పింది, కానీ ఒక ఎస్పైని బలి పశువును చేసి, దమనకాండ చేసిన వాళ్లను వదిలిపెట్టారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నెరేళ్ల బాధితుల పేరు చెప్పుకొని రేవంత్ రెడ్డి ఓట్లు వేయించుకున్నాడు. కానీ 30 నెలలు గడిచినా సరే ఇప్పటి వరకు నెరేళ్ల బాధితుల పేరు ఎత్తలేదు. ఈ ముఖ్యమంత్రికి కనీస మానవత్వం ఉందా? అని కవిత దుయ్యబట్టారు. నెరేళ్ల ప్రాంతం నెత్తురుతో తడవలేదా? మనందరం మానవత్వం మరిచిపోయామా? ఎట్టి పరిస్థితుల్లో మనకు జరిగిన అవమానంపై పోరాటం చేయాల్సిందేనని పిలుపునిచ్చారు. అన్ని పార్టీలను తాను కోరెదెక్కటే... నెరేళ్ల బాధితుల కుటుంబాలను ఆదుకోండని కోరారు. ఈ దమనకాండకు పాల్పడిన వాళ్లపై మనందరం కలిసి పోరాటం చేద్దామని, ఈ విషయంలో రాజకీయం వద్దని అభ్యర్థించారు. గత ప్రభుత్వంలోనూ, ఈ ప్రభుత్వంలోనూ ప్రశ్నించే వాళ్లపై దాష్టీకానికి పాల్పడుతున్నారని, ఇసుక కోసం ప్రాణాలు తీస్తారా? డబ్బు ముందు ప్రాణాలు పలుచన అయ్యాయా? పొన్నం ప్రభాకర్, భట్టి , అడ్లూరి లక్ష్మణ్ గారలను మీ మానవత్వం ఏమైంది? అని ప్రశ్నించారు. లోక్ సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ ని తీసుకొచ్చి న్యాయం చేస్తామని మాట ఇచ్చారు. ఏమైంది? నెరేళ్ల బాధితుల కన్నీళ్ల పునాదుల మీద మీరు అధికారం అనుభవించటం లేదా? ప్రశ్నించారు. చనిపోయిన గోపాల్ కుటుంబం 9 ఏళ్ల పాటు ఆసుపత్రుల చుట్టు తిరిగింది, అయినా ఒక్క రూపాయి కూడా వారికి ప్రభుత్వం నుంచి సాయం అందలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ బాధిత కుటుంబాలకు అండగా ఉండాలి. వాళ్ల పిల్లల చదువుల ఖర్చు భరించాలని డిమాండ్ చేశారు. నెరేళ్ల బాధితులందరికీ కచ్చితంగా ప్రభుత్వం కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని, ఈ దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు శిక్ష పడాలి. అప్పుడు మాత్రమే వారికి భయం ఉంటుందని తెలిపారు. పోలీసుల అయిన సరే వాళ్లకు కొట్టే అధికారం లేదని, నెరేళ్లలో బాధితులు తప్పు చేసి ఉంటే వాళ్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండేదన్నారు. తెలంగాణ రక్షణ సేన అంటే తెలంగాణను రక్షించుకునేందుకే పెట్టిన పార్టీ అని ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కారిస్తాం. నెరేళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి మజీద్, మాజీ మంత్రి బోడ జనార్దన్, రాష్ట్ర నాయకులు రూప్ సింగ్, పవన్, రంజిత్, ఆనంద్, ప్రవీణ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ నాగరాజు, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ చైతన్య, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పక్షులు, పర్యావరణ పరిరక్షణపై సైన్స్ ప్రాజెక్టులు చేపట్టాలి

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**ప్రజానావ, కామారెడ్డి:** విద్యార్థుల్లో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించేలా పక్షులు – పర్యావరణ స్పృహ అంశంపై సైన్స్ ప్రాజెక్టులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. దోమకొండ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి విద్యార్థి పర్యావరణ స్పృహను అలవరుచుకుని ప్రకృతి, పక్షుల సంరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. పక్షులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. సంఖ్యాశాస్త్రాన్ని నిత్యజీవితంలో ఉపయోగపడే విధంగా అభ్య సించాలని, పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్ష ణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సమర్థవంతంగా వినియోగించుకుని శాస్త్రీయ దృక్పథంతో పాటు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని విద్యార్థు లకు సూచించారు. అనంతరం పాఠశాలలోని వంటగది, మరుగుదొడ్లు, ప్రయోగ శాలలను కలెక్టర్ పరిశీలించారు. వంటగదిలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పని సరిగా పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రయోగశాలల్లో అందుబాటులో ఉన్న పరికరాలను సక్రమంగా వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యా శాఖాధికారి విజయకుమార్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

- రాష్ట్ర అధ్యక్షుడు కే ఈశ్వరరావు
- తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా సర్వసభ్య సమావేశం




**ప్రజానావ, సిరిసిల్ల :** తమ యూనియన్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉందని, ప్రతి కార్మికుడి ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు, సంక్షేమం, గౌరవం కోసం అనేక ఉద్యమాలు చేశామని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు కె ఈశ్వరరావు వెల్లడించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాజన్న సిరిసిల్ల జిల్లా జనరల్ బాడీ సమావేశం కర్నాల అనిల్ కుమార్ అధ్యక్షతనగ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాలువాల స్వామి, రాష్ట్ర అధ్యక్షులు కే. ఈశ్వర్ రావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మేనేజ్‌మెంట్‌తో పలుమార్లు చర్చలు జరిపి, ఎంఓయూ కూడా చేసుకున్నామని ఆ ఒప్పందాల ద్వారా కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆశించాం, కానీ ఆ హామీలు పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. ఎన్పీడీసీలో విలీనమైన తర్వాత కూడా తమ యూనియన్ పలు మార్లు సీఎండీ, కమీషనర్, అధికారులతో కలిసి యూనియన్ గా చేర్చడం జరిగిందని, పోరాటం ఆగలేదని, రాష్ట్ర మంత్రి ని కలిసి సమస్యలను వివరించామని, కమిషనర్ ఆఫ్ సొసైటీస్ ని కలిసి మెమొరాండం సమర్పించామని, సంబంధిత అధికారుల దృష్టికి ప్రతి సమస్యను తీసుకెళ్లామని వెల్లడించారు. ఇన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కార్మికుల సమస్యలు ఇప్పటికీ పూర్తిగా పరిష్కారం కాలేదని, ఇది ఎంతో బాధాకరం. కార్మికులు ఓపికగా ఎదురుచూస్తున్నారు. కానీ వారి సహనాన్ని బలహీనతగా భావించకూడదని హెచ్చరించారు. పోరాడితేనే హక్కులు వస్తాయి – ఐక్యతతోనే విజయం సాధ్యమవుతుంది అనే నినాదంతో ముందుకు సాగుదాం. అవసరమైతే మరింత పెద్ద ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి. కార్మికుల హక్కులు సాధించే వరకు తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం ఆగదన్నారు. కార్మికుల సమస్యలపై రాజన్న సిరిసిల్ల ఎస్ ఈ వేణుమాధవ్ సానుకూలంగా స్పందించగా ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఈ అంజయ్య, ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు ఆంజనేయులు, సిరిసిల్ల జిల్లా కార్యదర్శి నర్ర శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బుల్లెట్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రమణ, డివిజన్ అధ్యక్షులు కొమరయ్య, సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం, ట్రెజరర్ రాంబాబు, జిల్లా ఓబీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సిరిసిల్ల, వేములవాడ డివిజన్ కమిటీలను వేశారు

## పార్కులు, గ్రాండ్ ఎంట్రెన్స్‌లు నగర ప్రతిష్ఠకు ప్రతిబింబంగా ఉండాలి

- కమిషనర్ టీ. వెంకన్న
- సుందరీకరణ, హరితీకరణ పనులపై ఆకస్మిక తనిఖీలు
- పరిశుభ్రత, పచ్చదనం, నాణ్యమైన నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశం



**ప్రజానావ, వరంగల్:** నగరంలోని పార్కులు, గ్రాండ్ ఎంట్రెన్స్‌లు పట్టణ ప్రతిష్ఠను ప్రతిబింబించేలా తీర్చిదిద్దాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో హార్టికల్చర్ విభాగం పరిధిలోని పార్కులు, సెంట్రల్ మీడియన్లు, నర్సరీలు, గ్రాండ్ ఎంట్రెన్స్‌ల వద్ద కొనసాగుతున్న సుందరీకరణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పురోగతిని సమీక్షించారు. ముందుగా పబ్లిక్ గార్డెన్స్‌ను సందర్శించిన కమిషనర్ అక్కడ మొక్కల నిర్వహణ తీరును పరిశీలించారు. పార్కులో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, నడక మార్గాల వెంట ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రతను కాపాడాలని అధికారులకు సూచించారు. పార్కులను సందర్శించే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా నిరంతర పర్యవేక్షణతో నిర్వహణ చేపట్టాలని పలు సూచనలు చేశారు. అనంతరం ఎల్లాపూర్‌లో జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించి, వనమహోత్సవం సందర్భంగా పంపిణీ చేసేందుకు పెంచుతున్న మొక్కల వివరాలను హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి వద్ద తెలుసుకున్నారు. నర్సరీలో అన్ని రకాల మొక్కలను ఆరోగ్యవంతంగా పెంచి వనమహోత్సవ కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. తదుపరి ఎల్లాపూర్, కరీంనగర్ గ్రాండ్ ఎంట్రెన్స్ వద్ద కొనసాగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించారు. నగర ప్రవేశ ద్వారం ఆకర్షణీయంగా కనిపించేలా అలంకార, పూల మొక్కలతో అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. నగరంలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహ్లాదకరమైన అనుభూతి కలిగేలా హరిత వాతావరణాన్ని మరింత అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. హసన్‌పర్తి అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కేంద్రం వద్ద కొత్తగా అభివృద్ధి చేసిన గ్రీనరీ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్ అక్కడ మొక్కలు నాటారు. అనంతరం ఆరేపల్లి వద్ద ములుగు గ్రాండ్ ఎంట్రెన్స్‌ను సందర్శించి సుందరీకరణ పనులను పరిశీలించారు. కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించడం, మొక్కలకు అవసరమైన కత్తిరింపులు చేపట్టడం, పచ్చదనాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం ద్వారా నగర సౌందర్యాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్ని పార్కులు, సెంట్రల్ మీడియన్లు, నర్సరీలు, గ్రాండ్ ఎంట్రెన్స్‌ల నిర్వహణలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, హరితీకరణ పనుల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఏఈ వరుణ్‌తో పాటు హార్టికల్చర్, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ

**ప్రజానావ, వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించిన ఆయన, ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. వేములవాడకు వచ్చే భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మహిళల రక్షణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ వీరప్రసాద్, ఎస్ఐలు ప్రేమనందం, శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్ ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు బుర్లా చంద్రశేఖర్‌కు సిరిసిల్ల పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి రాధిక జైస్వాల్ ఈ తీర్పు వెలువరించారు. అప్పటి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు, కోర్టు మానిటరింగ్‌లో కృషి చేసిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. పోక్సో కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

## బైంసాలో 29న ప్రజా ఫిర్యాదుల స్వీకరణ శిబిరం

- ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహణ
- ఆధారాలతో ఫిర్యాదులు అందజేయాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపు

**ప్రజానావ, నిర్మల్:** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల స్వీకరణ శిబిరం ఈ నెల 29న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగనున్నట్లు జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల తెలిపారు. ఫిర్యాదుదారులు, కక్షిదారులు నేరుగా శిబిరానికి హాజరై తమ వినతులు, ఫిర్యాదులను సమర్పించవచ్చని సూచించారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి స్థానిక స్థాయిలో పరిష్కరించగల అంశాలకు వెంటనే తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారు. నిర్ణీత సమయంలో అవసరమైన ఆధారాలతో నిర్భయంగా ఫిర్యాదులను సమర్పించాలని ఆమె కోరారు. శిబిరంలో షీ టీం సిబ్బందితో పాటు పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలో వినూత్నంగా నిర్వహిస్తున్న ఈ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల తెలిపారు.

# ప్రజలే పాలనకు ప్రాధాన్యం

- ప్రతి విధానం సామాన్యుడి ప్రయోజనాల దిశగానే ఉండాలి
- ఉన్నతాధికారులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం
- స్వదేశీ సాంకేతికత, ఇంధన స్వావలంబనపై దృష్టి

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ పాలనలో ప్రజలే కేంద్ర బిందువుగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రతి విధానం, ప్రతి నిర్ణయం సామాన్య ప్రజల ప్రయోజనాలు, వారి ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన రెండో ఉన్నతస్థాయి సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం–పరిశ్రమలు, సాంకేతిక రంగాల అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ప్రభుత్వ శాఖల మధ్య ఉన్న అడ్డంకులను తొలగించి, సమన్వయంతో పనిచేయాలని ప్రధాని సూచించారు. అన్ని విభాగాలు ఒకే లక్ష్యంతో కలిసి పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అధికారులు బృంద స్ఫూర్తితో పనిచేసి దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మౌలిక వసతుల అభివృద్ధికి భారత్ భారీగా పెట్టుబడులు పెడుతున్నప్పటికీ, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని మోదీ అన్నారు. కీలక రంగాల్లో దేశీయ సామర్థ్యాలను పెంచుకోవడం ద్వారా సాంకేతిక స్వావలంబన సాధించాలని సూచించారు.

### ఇంధన రంగంలో స్వయం సమృద్ధి లక్ష్యం

ఇంధన భద్రత దేశ భద్రత, ఆర్థిక స్థిరత్వం, ప్రజల సంక్షేమంతో ముడిపడి ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, ప్రత్యామ్నాయ వనరుల వినియోగం, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు ద్వారా ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ సాంకేతికత వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మోదీ సూచించారు. కొత్త తరహా సైబర్ ముప్పులను సమర్థంగా ఎదుర్కొనేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, యువ ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలను ఈ రంగంలో భాగస్వాములను చేయాలని కోరారు.

### కొత్త విద్యా కోర్సులను రూపొందించండి

మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు పరిశ్రమల భాగస్వామ్యంతో కొత్త విద్యా కోర్సులను రూపొందించాలని ప్రధాని సూచించారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త సవాళ్లు, అవకాశాలకు అనుగుణంగా మారుతూ చురుకుగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు తమ విభాగాల పురోగతి, ప్రాధాన్యతలు, అమలు అంశాలను ప్రధానికి వివరించారు. సమావేశానికి కేబినెట్ కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు, వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు.

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టే చర్యలు

### ఐడీపీఐసీని ఏర్పాటు చేశామన్న ఆర్థికమంత్రి

**న్యూఢిల్లీ :** దేశంలో ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు 'ఇండియా డిజిటల్ పేమెంట్ ఇంటెలిజెన్స్ కార్పొరేషన్ (ఐడీపీఐసీ)' ను ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఏఐ వంటి సాంకేతికతను ఉపయోగించి.. బ్యాంకులు, ఆర్థిక సంస్థలను అలర్ట్ చేసేలా దీనిని రూపొందించినట్లు చెప్పారు. సైబర్ మోసాల కట్టడికి తీసుకుంటున్న చర్యలపై రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పెరుగుతున్న సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తున్నాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో సంప్రదించి ఐడీపీఐసీని ఏర్పాటు చేశాం. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతల సహాయంతో మోసాలను వెంటనే గుర్తించి సంబంధిత విభాగాలకు హెచ్చరికలు జారీ చేస్తుంది. మెటాడేటా స్థాయిలో సైబర్ స్కెరిటీ ముప్పులను గుర్తించేందుకు జాతీయ సైబర్ సమన్వయ కేంద్రాన్ని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేసింది. అదేవిధంగా సెర్ట్–ఇన్ పర్యవేక్షణలోనే ఆర్థిక రంగానికీ ఓ నోడల్ ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేశాం. ఇవి ఎప్పటికప్పుడు భాగస్వామ్యపక్షాలతో సమాచారాన్ని పంచుకుంటాయి. తద్వారా సకాలంలో చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# డిజిటల్ అరెస్టుకు ప్రత్యేక నేర హోదా ఇవ్వాలి

- కఠిన శిక్షలతో ప్రత్యేక చట్టాన్ని పరిశీలించాలి
- కేంద్రానికి సుప్రీంకోర్టు సూచన
- ప్రాథమిక ఆధారాలు లభిస్తే నిందితుల ఆస్తుల స్తంభింపజేయాలి



**న్యూఢిల్లీ:** దేశంలో వేగంగా పెరుగుతున్న డిజిటల్ అరెస్టు మోసాలను అరికట్టేందుకు కఠిన చట్టపరమైన చర్యలు అవసరమని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. డిజిటల్ అరెస్టును భారత శిక్షాస్మృతిలో ప్రత్యేక నేరంగా నిర్వచించి, దీనికి కఠిన శిక్షలు విధించేలా ప్రత్యేక నిబంధనలు తీసుకురావాలని మంగళవారం అభిప్రాయపడింది. అలాగే నిందితులపై ప్రాథమిక ఆధారాలు లభించిన వెంటనే వారి ఆస్తులను స్తంభింపజేసే చట్టపరమైన వెసులుబాటు కల్పించాలని కూడా సూచించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్మాల్య బాగ్చీ, జస్టిస్ వీ. మోహనతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. ప్రస్తుతం మోసగాళ్లు పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది లేదా ప్రభుత్వ శాఖల ప్రతినిధులుగా నటిస్తూ వీడియో, ఆడియో కాల్స్ ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్నారని ధర్మాసనం పేర్కొంది. ఈ తరహా నేరాలకు చట్టంలో స్పష్టమైన నిర్వచనం అవసరమని అభిప్రాయపడింది. విచారణ సందర్భంగా జస్టిస్ జాయ్మాల్య బాగ్చీ డీప్‌ఫేక్ టెక్నాలజీ దుర్వినియోగాన్ని ప్రస్తావించారు. మోసం, వ్యక్తిత్వ దొంగతనం వంటి నేరాల్లో డీప్‌ఫేక్‌ల వినియోగం పెరుగుతోందని, ఇలాంటి కొత్త తరహా సైబర్ నేరాలను కూడా చట్టబద్ధంగా నిర్వచించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్–142 ప్రకారం కొత్త నేరాలను న్యాయస్థానం సృష్టించలేదని, ఆ బాధ్యత శాసనసభదేనని స్పష్టం చేశారు.

### ముసాయిదా చట్టం సిద్ధమవుతోంది

సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, డిజిటల్ అరెస్టులు, డీప్‌ఫేక్‌లు, ఇతర ఆన్‌లైన్ నేరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం సమగ్ర ముసాయిదా బిల్లును రూపొందిస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి మాట్లాడుతూ, ఈ రంగంలో ఉన్న వ్యవస్థాపరమైన లోపాలను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉన్నతస్థాయి అంతర్‌శాఖ కమిటీ (ఐడీసీ) సమగ్ర నివేదికను సిద్ధం చేస్తోందని వెల్లడించారు. సైబర్ మోసాల్లో ఉపయోగిస్తున్న మ్యూల్ అకౌంట్లపై అనుమానం వచ్చిన వెంటనే ఆ ఖాతాల్లో లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేసే ప్రామాణిక విధానాన్ని (ఎస్‌ఓపీ) రిజర్వ్ బ్యాంక్ అధికారికంగా అమలు చేయాలని కేంద్రం కోరింది. అలాగే సైబర్ మోసాలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల ఫ్రీజింగ్, బాధితుల ఫిర్యాదుల పరిష్కారం, మోసపోయిన నగదు పునరుద్ధరణ వ్యవస్థలను అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో త్వరితగతిన అమలు చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది.

### సీబీఐ దర్యాప్తులో 20 ప్రధాన కేసులు

రూ.10 కోట్లకు పైగా నష్టం జరిగిన సుమారు 20 ప్రధాన డిజిటల్ మోసాల కేసులను సీబీఐ దర్యాప్తు చేస్తోందని అటార్నీ జనరల్ కోర్టుకు తెలిపారు. ఢిల్లీలో 76 ఏళ్ల వితంతువును డిజిటల్ అరెస్టు పేరుతో రూ.1.64 కోట్లు మోసం చేసిన కేసును కూడా సీబీఐ స్వాధీనం చేసుకుంది. ఈ తరహా మోసాల వెనుక అంతర్జాతీయ సైబర్ నేర ముఠాలు పనిచేస్తున్నాయని, వాటిని ఛేదించేందుకు ఇంటర్‌పోల్ సహకారాన్ని కూడా వినియోగిస్తున్నట్లు సీబీఐ వెల్లడించింది. డిజిటల్ అరెస్టులు, సైబర్ ఆర్థిక మోసాల నియంత్రణకు అవసరమైన మార్గదర్శకాలపై బుధవారం ఉత్తర్వులు జారీ చేస్తామని సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను పరిశీలించిన అనంతరం తదుపరి ఆదేశాలు వెలువరించనున్నట్లు ధర్మాసనం తెలిపింది.

# సుప్రీం గేటు వద్ద ఏం ఉండాలో మేమే నిర్ణయిస్తాం

- అశోక చక్రం ఏర్పాటు కోరిన పిటిషన్‌ను తిరస్కరించిన అత్యున్నత న్యాయస్థానం
- ప్రపంచంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి.. వాటిపై దృష్టి పెట్టండి
- పిటిషనర్‌కు సీజేఐ సూర్యకాంత్ సూచన

సుప్రీంకోర్టు ప్రధాన భవనంపై జాతీయ చిహ్నమైన అశోక చక్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం తోసిపుచ్చింది. సుప్రీంకోర్టు భవనం లేదా ప్రాంగణంలో ఏం ఏర్పాటు చేయాలనే అంశం పూర్తిగా కోర్టు పరిపాలనా పరిధిలోనిదేనని ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఇటువంటి విషయాల్లో న్యాయస్థానం స్వయంగా నిర్ణయం తీసుకుంటుందని పేర్కొంటూ పిటిషన్‌పై జోక్యం చేసుకోవడానికి ధర్మాసనం నిరాకరించింది. స్వయంగా పిటిషన్ దాఖలు చేసిన బదరవాడ వేణుగోపాల్ అలియాస్ బాబా ఖతర్నాక్ కోర్టు ఎదుట వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా స్పందించిన సీజేఐ.. సుప్రీంకోర్టు గేటు వద్ద ఏం ఏర్పాటు చేయాలో మేమే చూసుకుంటాం. ప్రపంచంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి... వాటిపై దృష్టి పెట్టండి అంటూ వ్యాఖ్యానించారు.

### జాతీయ చిహ్నం ఏర్పాటుపై విజ్ఞప్తి

సుప్రీంకోర్టు ప్రధాన గుంబజంపై జాతీయ చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని, అది న్యాయస్థానాల రాజ్యాంగబద్ధ గుర్తింపును ప్రతిబింబించే అంశమని పేర్కొంటూ వేణుగోపాల్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద గతంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఏడాది మార్చి 23న విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, ఈ అంశం న్యాయపరమైనది కాదని, పరిపాలనా స్థాయిలో పరిశీలించాల్సిన విషయమని పేర్కొంది. దీనిపై తగిన నివేదికను సంబంధిత అధికారుల ముందుంచాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్‌కు ఆదేశాలు జారీ చేసింది. మార్చి 23న ఇచ్చిన ఆదేశాల అమలు స్థితిగతులను తెలియజేయాలని కోరుతూ వేణుగోపాల్ మరో దరఖాస్తు దాఖలు చేశారు. అయితే ఆ దరఖాస్తును సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జూలై 3న సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం నమోదు చేశారు. అనంతరం రిజిస్ట్రార్ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆయన అప్పీల్ దాఖలు చేయగా, మంగళవారం విచారణకు వచ్చిన ఈ అప్పీల్‌ను కూడా ధర్మాసనం తిరస్కరించింది.

### కోర్టు పరిపాలనా అధికార పరిధిలోనే నిర్ణయం

సుప్రీంకోర్టు భవనం, ప్రాంగణంలో ఏర్పాటు చేసే చిహ్నాలు లేదా ఇతర అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం పూర్తిగా కోర్టు పరిపాలనా వ్యవస్థకే చెందుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంలో న్యాయస్థానం జోక్యం అవసరం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను తిరస్కరించింది.



## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు రూ. కోటి విలువైన బంగారు కిరీటం

**ప్రజానావ, ముంబై:** గురు పౌర్ణమి సందర్భంగా షిర్డీ సాయిబాబాకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తుడు మల్లాడి శ్రీనివాసరావు రూ. కోటి విలువైన 642 గ్రాముల బంగారు కిరీటాన్ని సమర్పించారు. నవరత్నాలు, సూర్యుడు, చంద్రుడు, నవగ్రహాల చెక్కడాలతో రూపొందించిన ఈ కిరీటాన్ని శ్రీ సాయిబాబా సంస్థాన్ అధికారులు స్వీకరించి, భక్తుడిని సత్కరించారు. అవసరమైన అధికారిక ప్రక్రియలు పూర్తైన తర్వాత కిరీటాన్ని సాయిబాబా నిత్య అలంకరణకు వినియోగిస్తామని సంస్థాన్ తెలిపింది.

# ఎన్నికల వేళ రక్తపాతం

- పీవోకేలో జేఏఏసీ కార్యకర్తలపై భద్రతా బలగాల కాల్పులు
- 14 మంది మృతి.. 20 మందికిపైగా గాయాలు
- ఆరోపణలను తోసిపుచ్చిన అధికారులు

**ఇస్లామాబాద్:** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో జరుగుతున్న తొలి దశ శాసనసభ ఎన్నికల సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిషేధిత జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన దీర్ఘయాత్ర హింసాత్మకంగా మారడంతో భద్రతా బలగాలు, నిరసనకారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో తమ సంస్థకు చెందిన 14 మంది కార్యకర్తలు మృతి చెందగా, 20 మందికిపైగా గాయపడినట్లు జేఏఏసీ మంగళవారం ప్రకటించింది. అయితే ఈ మరణాల సంఖ్యను పీవోకే అధికారులు ఖండిస్తూ, నిరసనకారులే ఆయుధాలతో దాడులకు దిగారని ఆరోపించారు. పీవోకే శాసనసభలో కశ్మీరీ శరణార్థుల కోసం కేటాయించిన 12 స్థానాలను రద్దు చేయాలని జేఏఏసీ గత నెల నుంచి ఆందోళనలు నిర్వహిస్తోంది. ఈ స్థానాలను పాకిస్థాన్ అధికార యంత్రాంగం రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తూ, తమకు అనుకూలమైన వ్యక్తిని ప్రధానమంత్రిగా ఎన్నుకునేలా ప్రభావితం చేస్తోందని సంస్థ ఆరోపిస్తోంది. సోమవారం 13 స్థానాలకు తొలి దశ పోలింగ్ జరుగుతుండగా, రావలకోట్ నుంచి ప్రాంతీయ రాజధాని ముజఫరాబాద్ వరకు జేఏఏసీ భారీ దీర్ఘయాత్ర చేపట్టింది. భద్రతా బలగాలు తమపై ఎలాంటి హెచ్చరిక లేకుండా కాల్పులు జరపడంతో కార్యకర్తలు మృతి చెందారని, గాయపడిన వారిని డ్రెక్ సమీపంలోని వైద్య శిబిరానికి తరలించినట్లు జేఏఏసీ తెలిపింది. అయితే ఈ మరణాల సంఖ్యను స్వతంత్రంగా నిర్ధారించలేకపోయారు.

### ముందుగా కాల్పులు జరిపింది జేఏఏసీనే

జేఏఏసీ కార్యకర్తలు కర్రలతో మాత్రమే వచ్చారన్న వాదనను పోలీసులు పూర్తిగా ఖండించారు. నిరసనకారులు ఆధునిక ఆయుధాలతో భద్రతా బలగాలపై కాల్పులు జరిపారని పీవోకే పోలీసు చీఫ్ కెప్టెన్ (రిటైర్డ్) లియాఖత్ అలీ మాలిక్ తెలిపారు. మృతదేహాలు అధికారికంగా స్వాధీనం కాకుండా, పోస్టుమార్టం జరగకుండా మరణాల సంఖ్యను నిర్ధారించడం సాధ్యం కాదన్నారు. గత నెలలో కూడా జేఏఏసీ 400 మంది మరణించారని ప్రకటించగా, అధికారికంగా ఐదుగురు మాత్రమే మృతిచెందినట్లు నమోదైందని గుర్తుచేశారు. ఈ ఘర్షణల్లో ఒక రేంజర్స్ జవాన్ మృతి చెందగా, మరో ఇద్దరు రేంజర్స్ సిబ్బంది, ఇద్దరు పోలీసులు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. కొండ ప్రాంతాల్లో ఉన్న నిరసనకారులు చీకటి పడిన తర్వాత భద్రతా బలగాలపై కాల్పులు జరిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. రావలకోట్‌లోకి ప్రవేశించేందుకు సుమారు 5 వేల మంది రెండు వర్గాలుగా ప్రయత్నించగా, వారిని భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. రిజర్వ్ స్థానాల రద్దు డిమాండ్‌తో జూన్ 9 నుంచి జేఏఏసీ పీవోకే అంతటా ఆందోళనలు, దీర్ఘయాత్ర నిర్వహిస్తోంది. తాజా ఘటనకు ముందు వరకు జరిగిన హింసాత్మక సంఘటనల్లో 40 మంది మరణించినట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో 34 మంది నిరసనకారులు, ఆరుగురు పోలీసులు, పారామిలిటరీ సిబ్బంది ఉన్నట్లు సమాచారం.

### నిషేధం కొనసాగింపు

శాసనసభ ఎన్నికలకు ముందు జేఏఏసీతో ప్రభుత్వం పలుమార్లు చర్చలు జరిపినా ఎలాంటి ఒప్పందం కుదరలేదు. అనంతరం గత నెలలో ఆ సంస్థపై నిషేధం విధించింది. ప్రస్తుతం కశ్మీర్ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో పాటు, జేఏఏసీ నిరసనలపై పాకిస్థాన్ మీడియాలో వార్తల ప్రసారాన్ని కూడా నిలిపివేసినట్లు సమాచారం. పీవోకేలో మొత్తం 53 స్థానాల శాసనసభ ఉంది. ఇందులో 45 స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతుండగా, మరో ఎనిమిది స్థానాలు మహిళలు, సాంకేతిక నిపుణులు, మత పెద్దలకు రిజర్వ్ చేశారు. తొలి దశ పోలింగ్ మీర్‌పూర్‌లో పూర్తికాగా, ముజఫరాబాద్‌లో ఆగస్టు 2న, పూంచ్ డివిజన్‌లో ఆగస్టు 10న పోలింగ్ నిర్వహించనున్నారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో మోసం

- వేలాది మందిని బంధించి బలవంతంగా ఆన్‌లైన్ స్కాముల్లో దింపుతున్న ముఠాలు
- ఉన్నత విద్యావంతులే ప్రధాన లక్ష్యంగా ప్రకటనలు
- బాధితుల్లో 80కిపైగా దేశాల ప్రజలు
- ఆసియాలో వేగంగా విస్తరిస్తున్న మానవ అక్రమ రవాణా
- భారత్ సహా పలు దేశాల నుంచి వేలాది మంది మోసపోయినట్లు హెచ్చరించిన ఐఓఎం

**జెనీవా:** విదేశాల్లో ఆకర్షణీయమైన ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మించి యువతను మోసగించి, ఆన్‌లైన్ మోసాలకు పాల్పడే కేంద్రాల్లో బలవంతంగా పనిచేయిస్తున్న మానవ అక్రమ రవాణా ముఠాల కార్యకలాపాలు ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయని ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఓఎం) హెచ్చరించింది. ముఖ్యంగా ఇంగ్లిష్‌లో మంచి ప్రావీణ్యం, ఉన్నత విద్యార్హతలు కలిగిన యువతనే లక్ష్యంగా చేసుకుని ఈ నేర ముఠాలు ఉచ్చు వేస్తున్నాయని సంస్థ వెల్లడించింది. సోషల్ మీడియా వేదికల ద్వారా విదేశీ ఉద్యోగాల పేరుతో నకిలీ ప్రకటనలు విడుదల చేసి అభ్యర్థులను ఆకర్షిస్తున్నారని ఐఓఎం తెలిపింది. విదేశాలకు చేరుకున్న తర్వాత వారి పాస్‌పోర్టులు, ఇతర గుర్తింపు పత్రాలను స్వాధీనం చేసుకుని, బెదిరింపులు, శారీరక హింస, అప్పుల పేరుతో బంధించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడేలా బలవంతం చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ తరహా మానవ అక్రమ రవాణాకు ఇప్పటివరకు 80కిపైగా దేశాలకు చెందిన ప్రజలు బలైనట్లు ఐఓఎం డైరెక్టర్ జనరల్ ఏమీ పోప్ తెలిపారు. ప్రస్తుతం ఈ నేరాలు ప్రధానంగా ఆసియా దేశాల్లో అధికంగా నమోదవుతున్నాయని, రోజురోజుకూ బాధితుల సంఖ్య పెరుగుతోందని ఆమె పేర్కొన్నారు.

### 114 బిలియన్ డాలర్ల నష్టం

ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాలు, నేరాల కార్యాలయం (యూఎన్‌వోడీసీ) అంచనా ప్రకారం, తూర్పు ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రాంతాల్లో ఆన్‌లైన్ మోసాల వల్ల గత ఏడాది సుమారు 114 బిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం సంభవించింది. ఈ ప్రాంతాల్లోని స్కామ్ కేంద్రాల్లో లక్షలాది మంది అక్రమంగా తరలించబడిన వ్యక్తులు బలవంతంగా పనిచేస్తున్నట్లు అంచనా. 2022 నుంచి 2025 మధ్య కాలంలో ఇలాంటి బలవంతపు నేరాలకు గురైన 3,500 మందికిపైగా బాధితులకు ఐఓఎం సహాయం అందించింది. ఇండోనేషియా, భారత్, శ్రీలంక, ఇథియోపియా, కెన్యా, బంగ్లాదేశ్ తదితర దేశాలకు చెందిన ప్రజలు ఈ మోసాలకు ఎక్కువగా బలవుతున్నారని సంస్థ వెల్లడించింది. విదేశీ ఉద్యోగాల పేరుతో వచ్చే ప్రకటనలను నమ్మే ముందు పూర్తిస్థాయిలో ధృవీకరించుకోవాలని ఐఓఎం ప్రజలను అప్రమత్తం చేసింది.

# ట్రంప్–నెతన్యాహూ కీలక భేటీ

- ఇరాన్ యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి సమావేశం
- ఇరాన్ అణు కార్యక్రమం, గాజా, లెబనాన్ పరిణామాలపై విస్తృత చర్చ
- అబ్రహాం ఒప్పందాల విస్తరణ, ప్రాంతీయ భద్రతపై సమీక్ష
- రాజకీయ ఒత్తిళ్ల మధ్య గంటన్నరపాటు చర్చలు

**వాషింగ్టన్:** ఇరాన్‌పై సంయుక్త సైనిక చర్య చేపట్టిన అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తొలిసారిగా వైట్‌హౌస్‌లో సమావేశమయ్యారు. సుమారు గంటన్నరపాటు జరిగిన ఈ భేటీ సానుకూలంగా, ఫలప్రదంగా సాగినట్లు వైట్‌హౌస్ తెలిపింది. ఇరాన్ అణు కార్యక్రమం, గాజా, లెబనాన్‌లో తాజా పరిస్థితులు, అబ్రహాం ఒప్పందాల విస్తరణ, ప్రాంతీయ భద్రత వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించింది. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన తాజా నిఘా సమాచారాన్ని ట్రంప్‌తో పంచుకోవాలని నెతన్యాహూ భావించినట్లు సమాచారం. అయితే ఇరాన్ అంశంలో తమ మధ్య స్వల్ప అభిప్రాయ భేదాలు ఉన్నాయని సమావేశానికి ముందే ట్రంప్ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలువరించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

### గాజా, లెబనాన్ పరిస్థితుల సమీక్ష

గాజాలో పునర్నిర్మాణ చర్యలు, అంతర్జాతీయ స్థిరీకరణ బలగాల మోహరింపు, లెబనాన్‌లో భద్రతా పరిస్థితులు, ఇజ్రాయెల్–హెజ్‌బొల్లా ఘర్షణల అనంతర పరిణామాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. దక్షిణ లెబనాన్‌లో కొన్ని ప్రాంతాల్లో లెబనాన్ సైన్యం మోహరింపునకు ఇజ్రాయెల్ అంగీకరించిన అంశాన్ని కూడా సమీక్షించారు.

### రాజకీయ ఒత్తిళ్ల నడుమ భేటీ

అమెరికాలో మధ్యంతర ఎన్నికలు సమీపిస్తుండగా యుద్ధాన్ని ముగించాలని ట్రంప్‌పై ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు స్వదేశంలో ఎన్నికలు, అంతర్గత రాజకీయ విమర్శలను నెతన్యాహూ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం సందర్భంగా వైట్‌హౌస్ వెలుపల కొందరు నిరసనకారులు నెతన్యాహూకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు.

# చక్కెర నిల్వలపై కఠిన ఆంక్షలు

- డీలర్లు 30 రోజులకంటే ఎక్కువ నిల్వ ఉంచరాదు
- గరిష్ఠంగా 4వేల క్వింటాళ్లకే పరిమితి
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఆగస్టు 1 నుంచి నవంబర్ 30 వరకు అమలు



**న్యూఢిల్లీ:** దేశంలో చక్కెర ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చక్కెర డీలర్లు 30 రోజులకంటే ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా, ఒకేసారి గరిష్ఠంగా 4,000 క్వింటాళ్లకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలు ఆగస్టు 1 నుంచి నవంబర్ 30, 2026 వరకు అమల్లో ఉంటాయి. 1955 నాటి ఎస్సెన్షియల్ కమోడిటీస్ చట్టం, 2025 నాటి షుగర్ (కంట్రోల్) ఆర్డర్ ప్రకారం ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. డీలర్లు స్వీకరించిన చక్కెరను 30 రోజులకంటే ఎక్కువ నిల్వ ఉంచకూడదని, దేశంలో ఎక్కడైనా ఒకేసారి 4,000 క్వింటాళ్లకు మించి నిల్వ చేయరాదని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖాతాలో ఉన్న చక్కెర నిల్వలు, అలాగే ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వాలు లేదా వాటి అధీకృత సంస్థలు నిల్వ చేసే చక్కెరకు ఈ నిబంధనలు వర్తించవు. చక్కెర డీలర్లు తమ వద్ద ఉన్న నిల్వ వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో ప్రకటించి, ఎప్పటికప్పుడు నవీకరించాలని కేంద్రం ఆదేశించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కూడా కేంద్రం నిర్దేశించిన పరిమితులకు లోబడి స్టాక్ నిబంధనలు అమలు చేయాలని సూచించింది.

### ధరల నియంత్రణే లక్ష్యం

లోటు వర్షపాతం అంచనాల నేపథ్యంలో దేశీయంగా చక్కెర లభ్యతను పెంచి ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్రం ఇప్పటికే చక్కెర ఎగుమతులపై నిషేధం విధించింది. ఇదే క్రమంలో నిల్వలపై పరిమితులు అమలు చేస్తోంది. మరోవైపు దేశంలో చక్కెర నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఊహాగానాలతో భారీగా కొనుగోళ్లు చేయవద్దని ఇటీవల చక్కెర పరిశ్రమ సంఘాలు కూడా వ్యాపారులను కోరాయి.

# నీట్‌లో వైఫల్యం ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య

**ప్రజానావ, ముంబై:** నీట్ పరీక్షలో ఆశించిన ఫలితం రాక తీవ్ర మనోవేదనకు గురైన ఇద్దరు విద్యార్థినులు మహారాష్ట్రలో ఆత్మహత్య చేసుకున్నారు. సతారా జిల్లా కరాడ్ తాలూకాకు చెందిన 18 ఏళ్ల సమీక్ష దీపక్ పవార్ ఎలుకల మందు తాగి, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. అలాగే అహిల్యానగర్‌కు చెందిన 19 ఏళ్ల అంకిత సురేష్ సాంగలే కటాఫ్ మార్కులకు 11 మార్కులు తక్కువ (166) రావడంతో జూలై 25న ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ రెండు ఘటనలు పరీక్షల ఒత్తిడి, మానసిక ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# టర్కియేలో ఇరాక్ ప్రధాని కీలక పర్యటన

- చమురు పైప్‌లైన్, వాణిజ్యం, భద్రతపై చర్చలు
- గల్ఫ్‌పై ఆధారాన్ని తగ్గించే ప్రత్యామ్నాయ ఎగుమతి మార్గాలపై దృష్టి

**అంకారా:** ఇరాక్ కొత్త ప్రధాని అలీ అల్–జైదీ మంగళవారం టర్కియేలో అధికారిక పర్యటనకు చేరుకున్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన చేపట్టిన మూడో విదేశీ పర్యటన ఇదే. ఈ సందర్భంగా అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్‌తో భద్రత, వాణిజ్యం, ఇంధనం, రవాణా, జల వనరుల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి అంశాలపై చర్చలు జరపనున్నారు. గల్ఫ్ ప్రాంత ఉద్రిక్తతల ప్రభావాన్ని తగ్గించేందుకు దక్షిణ ఇరాక్‌లోని బస్రా నుంచి టర్కియేలోని సెయ్హాన్ పోర్టు, అక్కడి నుంచి సిరియాలోని బనియాస్ పోర్టు వరకు చమురు పైప్‌లైన్ నిర్మాణ ప్రతిపాదనపై ఇరు దేశాలు చర్చించనున్నాయి. ఇటీవల అమెరికా పర్యటనలో 60 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదిరిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

### పీకేకే అంశంపైనా చర్చలు

ఇరు దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా సంయుక్త మౌలిక వసతుల ప్రాజెక్టులపై కూడా చర్చలు జరగనున్నాయి. టర్కియే–ఇరాక్ సరిహద్దులో కార్యకలాపాలు సాగిస్తున్న కుర్దిష్ వర్కర్స్ పార్టీ (పీకేకే) అంశం కూడా సమావేశాల్లో కీలకంగా ఉండనుంది. శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు పరిమిత క్షమాభిక్షకు సంబంధించిన చట్టాన్ని తీసుకురావాలని టర్కియే ప్రభుత్వం యోచిస్తోంది. 1984 నుంచి సాయుధ పోరాటం సాగిస్తున్న పీకేకేను టర్కియే, అమెరికా, యూరోపియన్ యూనియన్ ఉగ్రవాద సంస్థగా గుర్తించాయి.

# కన్నీటి నుంచి కామన్వెల్త్ స్వర్ణం వరకు

## షర్మిల విజయం స్ఫూర్తిదాయకం

- కుటుంబ హింస, పోలియో, పేదరికాన్ని జయించిన భారత పారా అథ్లెట్
- ఓటమిని కాదు.. జీవితాన్నే జయించా అన్నట్లుగా స్వర్ణ పతకంతో అద్భుత ప్రస్థానం

**గ్లాస్గో:** కామన్వెల్త్ గేమ్స్ మహిళల ఎఫ్57 సీటెడ్ షాట్‌పుట్‌లో స్వర్ణ పతకం సాధించిన భారత పారా అథ్లెట్ షర్మిల ధంకర్ విజయం కేవలం క్రీడా ప్రపంచానికే పరిమితం కాదు. కుటుంబ హింస, పోలియో, పేదరికం, జీవితంలోని ఎన్నో కఠిన పరిస్థితులను అధిగమించి అత్యున్నత స్థాయికి చేరుకున్న ఆమె ప్రస్థానం లక్షల మందికి స్ఫూర్తిగా నిలిచింది. వివాహం తర్వాత మద్యానికి బానిసైన తొలి భర్త నుంచి షర్మిల తీవ్ర శారీరక, మానసిక హింసను ఎదుర్కొన్నారు. ఇద్దరు కుమార్తెలు జన్మించడమే కారణంగా ఆమెను, పెద్ద కుమార్తెను సైతం వేధించేవాడని షర్మిల తెలిపారు. రెండో కుమార్తె పుట్టిన కేవలం 37 రోజులకే ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుంచి బయటకు పంపించాడని చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యుల అండతో విడాకులు తీసుకుని తల్లిదండ్రుల వద్దకు చేరి జీవితాన్ని కొత్తగా ప్రారంభించారు.

### పోలియోతో పోరాడుతూ..

రెండేళ్ల వయసులో పోలియో బారిన పడటంతో ఆమె కుడి కాలు శాశ్వతంగా దెబ్బతింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై దృష్టి కోల్పోకుండా పదో తరగతి వరకు ప్రతి పరీక్షలోనూ మొదటి స్థానం సాధించినట్లు షర్మిల తెలిపారు. కుటుంబ పరిస్థితుల కారణంగా ఉన్నత చదువులకు అవకాశం లేక చిన్న వయసులోనే వివాహం జరిగింది.

### రెండో వివాహం... క్రీడల్లో కొత్త జీవితం

రెండో భర్త తనలోని ప్రతిభను గుర్తించి క్రీడల వైపు ప్రోత్సహించడంతో ఆమె జీవితంలో కీలక మలుపు తిరిగింది. శిక్షణ కోసం తన భర్త తనకున్న వనరులన్నీ వినియోగించగా, ఆర్థిక అవసరాల కోసం తల్లి సొంత భూమిని కూడా విక్రయించినట్లు షర్మిల వెల్లడించారు. కోచ్ టెక్‌చంద్ మార్గదర్శకత్వంలో సీటెడ్ షాట్‌పుట్‌లో శిక్షణ పొందిన ఆమె క్రమంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.

### నాలుగో స్థానం నుంచి స్వర్ణ పతకం వరకు

2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్న షర్మిల, ఈ ఏడాది ఫజ్జా ఇంటర్నేషనల్ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి తన సత్తా చాటారు. అదే ఆత్మవిశ్వాసంతో గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో మహిళల ఎఫ్57 సీటెడ్ షాట్‌పుట్‌లో అద్భుత ప్రదర్శన చేసి స్వర్ణం కైవసం చేసుకుని భారత కీర్తిని ఇనుమడింప జేశారు.

### ముగ్గురం పతకాలు తెస్తాం

ప్రస్తుతం 15, 12 ఏళ్ల వయసున్న తన ఇద్దరు కుమార్తెలు కూడా క్రీడల్లోనే రాణిస్తున్నారని షర్మిల తెలిపారు. పెద్ద కుమార్తె జావెలిన్ త్రోలో, చిన్న కుమార్తె లాంగ్ జంప్‌లో శిక్షణ పొందుతున్నారని చెప్పారు. భారత్‌లో జరిగే తదుపరి కామన్వెల్త్ గేమ్స్‌లో తాము ముగ్గురూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి దేశానికి పతకాలు సాధిస్తామని తన కుమార్తెలు చెబుతుండటం జీవితంలో అత్యంత సంతోషకరమైన క్షణమని షర్మిల భావోద్వేగంగా పేర్కొన్నారు.



## చరిత్ర సృష్టించిన షర్మిల

- పారా అథ్లెటిక్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణ పతకం అందించిన షాట్‌పుట్ స్టార్
- ఎఫ్57 విభాగంలో సీజన్ అత్యుత్తమ ప్రదర్శన
- శిల్పా శైలాకు కాంస్యం

కామన్వెల్త్ గేమ్స్ పారా అథ్లెటిక్స్‌లో భారత పారా అథ్లెట్ షర్మిల ధంకర్ చరిత్ర సృష్టించారు. మహిళల ఎఫ్57 షాట్‌పుట్ విభాగంలో 9.81 మీటర్ల సీజన్ అత్యుత్తమ త్రోతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని కామన్వెల్త్ గేమ్స్ చరిత్రలో పారా అథ్లెటిక్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించారు. ఈ విజయంతో పారా అథ్లెటిక్స్‌లో భారత్‌కు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న స్వర్ణ కలను షర్మిల సాకారం చేశారు. అదే విభాగంలో పోటీపడిన మరో భారత అథ్లెట్ శిల్పా శైలా వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో 7.26 మీటర్ల దూరం విసిరి తొలుత నాలుగో స్థానంలో నిలిచారు. అయితే నైజీరియాకు చెందిన యూచారియా అయ్యాజీ సాధించిన మార్కుపై భారత బృందం అభ్యంతరం వ్యక్తం చేయగా అధికారులు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఆమె నమోదైన ఏకైక చెల్లుబాటు త్రో కూడా ఫౌల్‌గా తేలడంతో శిల్పా శైలాకు కాంస్య పతకం దక్కింది. దీంతో ఈ విభాగంలో భారత్ ఒక స్వర్ణం, ఒక కాంస్యంతో మొత్తం రెండు పతకాలు సాధించింది. షర్మిల చారిత్రక విజయంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పారా అథ్లెటిక్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణ పతకం అందించిన షర్మిలకు అభినందనలు తెలుపుతూ, ఆమె భవిష్యత్ పోటీల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రోకోలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉంది

- వారిద్దరూ 2027 ప్రపంచకప్ జట్టులో ఉంటారు
- అనుభవమే భారత జట్టుకు అతిపెద్ద బలం
- రోహిత్ టైమింగ్.. కోహ్లీ ఫిట్‌నెస్ అందరికీ ఆదర్శం
- ఫిట్‌నెస్ ఉంటే ఆటకు వయసు అడ్డంకి కాదు
- పాక్ మాజీ కెప్టెన్, దిగ్గజ బ్యాటర్ జహీర్ అబ్బాస్



**కరాచీ:** భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు ఇంకా అత్యున్నత స్థాయిలో రాణించే సత్తా ఉందని, 2027 వన్డే ప్రపంచకప్‌లోనూ వీరిద్దరూ భారత జట్టుకు కీలక ఆటగాళ్లుగా కొనసాగుతారని పాకిస్థాన్ మాజీ కెప్టెన్, దిగ్గజ బ్యాటర్ జహీర్ అబ్బాస్ విశ్వాసం వ్యక్తం చేశారు. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ప్రపంచకప్‌లో భారత జట్టుకు కోహ్లీ, రోహిత్‌ల అపార అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్‌కు చెందిన ఓ టెలివిజన్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జహీర్ అబ్బాస్ మాట్లాడుతూ.. కోహ్లీ, రోహిత్ ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఇద్దరని కొనియాడారు. ఫిట్‌గా ఉండి నిలకడగా పరుగులు చేస్తుంటే వయసు ఎప్పుడూ అడ్డంకి కాదు. వారి నైపుణ్యం, అనుభవం దృష్ట్యా 2027 ప్రపంచకప్‌లో ఆడకూడదనే కారణమే కనిపించడం లేదు అని వ్యాఖ్యానించారు. అత్యున్నత స్థాయిలో ఎన్నో ఏళ్లు ఆడిన ఆటగాళ్లకు పరుగులు చేయడం సహజమైపోతుందని జహీర్ చెప్పారు. కోహ్లీ ఇప్పటికీ అత్యుత్తమ ఫిట్‌నెస్‌ను కొనసాగిస్తున్నాడని, రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై మరింత శ్రద్ధ పెడితే ఇంకా ఎక్కువకాలం అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించగలడని అభిప్రాయపడ్డారు.



## భారత్‌కు మరో మూడు పతకాలు ఖాయం

**గ్లాస్గో:** కామన్వెల్త్ గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో భారత్‌కు మరో మూడు పతకాలు ఖాయమయ్యాయి. మహిళల 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్, మహిళల 60 కేజీల విభాగంలో ప్రియా ఘంఘాస్, పురుషుల 55 కేజీల విభాగంలో జాదుమణి సింగ్ సెమీఫైనల్స్‌కు చేరి కనీసం కాంస్య పతకాలను ఖాయం చేసుకున్నారు. అయితే మాజీ ఆసియా చాంపియన్ పార్వీన్ హూడా క్వార్టర్‌ఫైనల్లో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆసియా క్రీడల కాంస్య పతక విజేత ప్రీతి పవార్ మహిళల 54 కేజీల క్వార్టర్‌ఫైనల్లో ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన నికోల్ క్లైడ్‌పై 5–0 ఏకగ్రీవ తీర్పుతో ఘన విజయం సాధించింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ప్రీతి వేగం, కచ్చితమైన పంచ్‌లతో ప్రత్యర్థిని పూర్తిగా ఆధిపత్యంలోకి తీసుకెళ్లి చివరకు సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. సెమీస్‌లో జాంబియాకు చెందిన కేథరిన్ మ్వాపేతో తలపడనుంది.

### ప్రియా అద్భుత పునరాగమనం

మహిళల 60 కేజీల విభాగంలో ఆసియా చాంపియన్ ప్రియా ఘంఘాస్ తొలి రౌండ్‌లో వెనుకబడినా, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని స్కాట్లాండ్ బాక్సర్ నియామ్ మిచెల్‌పై 4–1 స్ప్లిట్ డెసిషన్‌తో విజయం సాధించింది. సెమీఫైనల్లో ఇంగ్లండ్‌కు చెందిన లూసీ కింగ్స్–వీట్‌లేతో ఫైనల్ బెర్త్ కోసం పోటీ పడనుంది. ఇక పురుషుల 55 కేజీల క్వార్టర్‌ఫైనల్లో జాదుమణి సింగ్ జాంబియాకు చెందిన మ్వెంగో మ్వాలేపై 5–0 తేడాతో ఏకగ్రీవ నిర్ణయంతో గెలిచి సెమీఫైనల్‌కు చేరాడు. అన్ని రౌండ్లలోనూ ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చెలాయించిన జాదుమణి భారత్‌కు మరో పతకాన్ని ఖాయం చేశాడు. మహిళల 65 కేజీల విభాగంలో మాజీ ఆసియా చాంపియన్, ప్రపంచ చాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత పార్వీన్ హూడా క్వార్టర్‌ఫైనల్లో ఇంగ్లండ్‌కు చెందిన సాచా హికీ చేతిలో 2–3 స్ప్లిట్ డెసిషన్‌తో ఓటమి పాలైంది. చివరి రౌండ్‌లో మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ తొలి రెండు రౌండ్లలో వెనుకబడటంతో టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది.

### హర్జిందర్ కౌర్, గుల్వీర్ సింగ్‌కు రజతాలు

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు మరో రెండు రజత పతకాలు దక్కాయి. మహిళల 69 కేజీల వెయిట్‌లిఫ్టింగ్‌లో హర్జిందర్ కౌర్ 227 కిలోల మొత్తం బరువు ఎత్తి రజతం సాధించగా, పురుషుల 10,000 మీటర్ల పరుగులో గుల్వీర్ సింగ్ రజతం గెలిచి ఈ విభాగంలో కామన్వెల్త్ గేమ్స్ పతకం సాధించిన తొలి భారత అథ్లెట్‌గా చరిత్ర సృష్టించాడు. బాక్సింగ్‌లో ప్రీతి పవార్, ప్రియా ఘంఘాస్, జాదుమణి సింగ్ సెమీఫైనల్స్‌కు చేరి కనీసం మూడు కాంస్య పతకాలను ఖాయం చేశారు. అయితే పార్వీన్ హూడా, కపిల్ పోఖారియా క్వార్టర్‌ఫైనల్స్‌లో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించారు. ప్రస్తుతం భారత్ రెండు స్వర్ణాలు, ఏడు రజతాలు, మూడు కాంస్యాలతో మొత్తం 12 పతకాలతో పతకాల పట్టికలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది.



# Business
# బిజినెస్

## భారత్‌లో విస్తరణకు కోకాకోలా పెద్దపీట

- దీర్ఘకాల వృద్ధి అవకాశాలున్న మార్కెట్‌గా గుర్తింపు
- అందుబాటు ధరల ఉత్పత్తులు, ప్రీమియం సెగ్మెంట్లపై దృష్టి



**న్యూఢిల్లీ:** భారత్ తమకు అత్యంత కీలకమైన, దీర్ఘకాల వృద్ధి అవకాశాలున్న మార్కెట్ అని ప్రముఖ శీతల పానీయాల సంస్థ కోకాకోలా పేర్కొంది. దేశంలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను విస్తరించడంతో పాటు అందుబాటు ధరల విభాగం, ప్రీమియం మార్కెట్‌పై మరింత దృష్టి సారిస్తున్నట్లు సంస్థ సీఈఓ హెన్రిక్ బ్రౌన్ తెలిపారు. కంపెనీ జూన్ త్రైమాసిక ఫలితాల అనంతరం నిర్వహించిన సమావేశంలో బ్రౌన్ మాట్లాడుతూ.. ఆసియా–పసిఫిక్ ప్రాంతంతో పాటు భారత్ తమకు అత్యంత ఆకర్షణీయమైన మార్కెట్‌గా ఉందన్నారు. భవిష్యత్ వృద్ధిని దృష్టిలో ఉంచుకుని భారత్‌లో ముందస్తు పెట్టుబడులు కొనసాగిస్తామని తెలిపారు. భారత్‌లో కోకాకోలా టాప్–10 బ్రాండ్లలో ఏడు బ్రాండ్లు తమవేనని బ్రౌన్ వెల్లడించారు. ఆయా బ్రాండ్ల విలువను మరింత పెంచడం, వినియోగదారులతో అనుబంధాన్ని బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. మార్కెట్ విస్తరణ కోసం శీతల పానీయాల పరికరాలు, అవసరమైన మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెడుతున్నట్లు చెప్పారు.

### ప్రపంచ వృద్ధికి భారత్ తోడ్పాటు

2026 రెండో త్రైమాసికంలో కోకాకోలా ప్రపంచవ్యాప్తంగా విక్రయ పరిమాణం 5 శాతం పెరిగిందని సంస్థ తెలిపింది. భారత్, చైనా, అమెరికా, బ్రెజిల్ మార్కెట్లు ఈ వృద్ధికి ప్రధానంగా దోహదం చేశాయని పేర్కొంది. ఇదే కాలంలో కంపెనీ ఆదాయం 7 శాతం పెరిగి 13.4 బిలియన్ డాలర్లకు చేరినట్లు వెల్లడించింది.

## స్టాక్ మార్కెట్లకు స్వల్ప నష్టం

- 69 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 10 పాయింట్లు దిగజారిన నిఫ్టీ
- ఆసియా మార్కెట్ల అమ్మకాల ఒత్తిడి
- కేంద్ర బ్యాంకుల విధాన నిర్ణయాలపై ఇన్వెస్టర్ల అప్రమత్తత

**ముంబై:** ఈ వారం అమెరికా ఫెడరల్ రిజర్వ్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ (బీఓఈ), బ్యాంక్ ఆఫ్ జపాన్ (బీఓజే) ద్రవ్య విధాన సమావేశాల నేపథ్యంలో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ఆసియా మార్కెట్లలో భారీ అమ్మకాల ఒత్తిడి ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 69.86 పాయింట్లు (0.09 శాతం) క్షీణించి 76,765.92 వద్ద ముగియగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 10.60 పాయింట్లు (0.04 శాతం) తగ్గి 23,985.35 వద్ద స్థిరపడింది. జూన్ త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 3.17 శాతం తగ్గి రూ.2,680 కోట్లకు చేరడంతో హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యూఎల్) షేరు 6.97 శాతం పతనమైంది. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా నష్టపోయాయి. మరోవైపు టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్, ఎటర్నల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాల వారీగా క్యాపిటల్ గూడ్స్, పవర్, యుటిలిటీస్, ఎఫ్ఎంసీజీ, ఇండస్ట్రియల్స్, ఎనర్జీ, కమోడిటీస్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అయితే ఐటీ, ఫోకస్డ్ ఐటీ, రియాల్టీ, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు లాభపడ్డాయి. బీఎస్ఈలో 2,629 షేర్లు నష్టపోగా, 1,626 షేర్లు లాభపడ్డాయి.




### ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగింపు

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐలు) సోమవారం రూ.1,688.23 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు ఎక్స్ఛేంజ్ గణాంకాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా, అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 2.82 శాతం తగ్గి 85.87 డాలర్లకు చేరడం మార్కెట్లకు కొంత ఊరటనిచ్చింది. దక్షిణ కొరియా కోస్పీ సూచీ భారీగా పతనమవగా, జపాన్ నిక్కీ, షాంఘై సూచీలు కూడా నష్టాల్లో ముగిశాయి. హాంకాంగ్ హ్యాంగ్‌సెంగ్ మాత్రం స్వల్ప లాభంతో ముగిసింది. యూరప్ మార్కెట్లు సానుకూల ధోరణిలో ట్రేడవగా, అమెరికా మార్కెట్లు మిశ్రమ ఫలితాలతో ముగిశాయి.



## భారీగా పడిపోయిన బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ:** దేశీయ బులియన్ మార్కెట్‌లో మంగళవారం బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. బలపడిన రూపాయి, అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాల ప్రభావంతో 99.9 శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ.2,640 తగ్గి రూ.1,47,000కు (అన్ని పన్నులు కలిపి) చేరింది. సోమవారం ఇది రూ.1,49,640గా నమోదైందని అఖిల భారత సరాఫా సంఘం తెలిపింది. వెండి ధరలు కూడా భారీగా క్షీణించాయి. కిలో వెండి ధర రూ.5,200 తగ్గి రూ.2,24,800కు చేరింది. గత ట్రేడింగ్ సెషన్‌లో ఇది రూ.2.30లక్షల వద్ద ముగిసింది.

## రూ.12,604 కోట్ల ప్రభుత్వ బాండ్ల బైబ్యాక్

- రుణ నిర్వహణలో భాగంగా ఆర్బీఐ చర్యలు
- బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యతకు ఊతం




**ముంబై:** ప్రభుత్వ రుణ నిర్వహణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రూ.12,604.07 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను తిరిగి కొనుగోలు చేసింది. వేలంలో మార్కెట్ భాగస్వాముల నుంచి వచ్చిన రూ.16,959.07 కోట్ల ప్రతిపాదనల్లో ఈ మొత్తానికి సంబంధించిన బిడ్లను ఆర్బీఐ ఆమోదించింది. అత్యధికంగా 7.33 శాతం జీఎస్ 2026 సెక్యూరిటీలను రూ. 8,960.69 కోట్ల మేర కొనుగోలు చేయగా, 8.15 శాతం జీఎస్ 2026, 5.74 శాతం జీఎస్ 2026, 8.24 శాతం జీఎస్ 2027 బాండ్లను కూడా తిరిగి కొనుగోలు చేసింది. గడువు ముగియనున్న ప్రభుత్వ సెక్యూరిటీలను ముందుగానే బైబ్యాక్ చేయడం ద్వారా రుణ చెల్లింపుల నిర్వహణను సులభతరం చేయడం, భవిష్యత్ రుణ భారాన్ని సమతుల్యం చేయడం ఈ చర్య లక్ష్యమని ఆర్బీఐ తెలిపింది. ఈ ప్రక్రియతో బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత పెరగనుంది. జూలై 27 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థలో దాదాపు రూ.1.01 లక్షల కోట్ల అదనపు ద్రవ్య లభ్యత ఉన్నట్లు ఆర్బీఐ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) కీలక నియామకాలు చేపట్టింది. సంస్థ బోర్డు నిర్ణయం మేరకు శతమాన్యు శ్రీవాస్తవను చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ)గా, వరదరాజన్ ముత్తువెంకటరామన్‌ను చీఫ్ రిస్క్ ఆఫీసర్ (సీఆర్ఓ)గా నియమించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్)గా ఉన్న శ్రీవాస్తవ జూలై 28 నుంచి సీఎఫ్ఓగా బాధ్యతలు స్వీకరించారు.

## బీమా రంగంలో ఎస్‌బీఐ లైఫ్ దూకుడు

SBI Life
Apne liye. Apno ke liye.

- కొత్త వ్యాపారంలో 23శాతం వృద్ధి.. రూ.8,908 కోట్ల ప్రీమియం

**ముంబై:** దేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ 2026–27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (జూన్ 30తో ముగిసిన కాలానికి) అన్ని కీలక ఆర్థిక సూచీల్లో బలమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ కాలంలో సంస్థ కొత్త వ్యాపార ప్రీమియం (న్యూ బిజినెస్ ప్రీమియం–ఎన్‌బీపీ) రూ.8,908 కోట్లకు చేరగా, గతేడాది ఇదే కాలంలో నమోదైన రూ.7,268 కోట్లతో పోలిస్తే 23 శాతం పెరిగింది. రెగ్యులర్ ప్రీమియం 40 శాతం వృద్ధి నమోదు చేయడం కంపెనీ పనితీరుకు బలమైన సూచికగా నిలిచింది. రక్షణ (ప్రొటెక్షన్) బీమా విభాగంలో ఎస్‌బీఐ లైఫ్ అత్యుత్తమ వృద్ధిని నమోదు చేసింది. ఈ విభాగంలో కొత్త వ్యాపార ప్రీమియం రూ.1,958 కోట్లకు చేరి 100 శాతం పెరిగింది. వ్యక్తిగత ప్రొటెక్షన్ బీమా ప్రీమియం 22 శాతం వృద్ధితో రూ.202 కోట్లకు చేరుకుంది. వ్యక్తిగత కొత్త వ్యాపార ప్రీమియం రూ.5,613 కోట్లుగా నమోదై, గత ఏడాదితో పోలిస్తే 14 శాతం పెరిగింది. తొలి త్రైమాసికంలో కంపెనీ పన్ను అనంతర నికర లాభం (పీఏటీ) రూ.725 కోట్లుగా నమోదైంది. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 22 శాతం అధికం. వార్షిక ప్రీమియం సమాన విలువ (ఏపీఈ) రూ.5,379 కోట్లకు చేరి 36 శాతం వృద్ధిని నమోదు చేసింది. కొత్త వ్యాపార మొత్తం బీమా హామీ (టోటల్ న్యూ బిజినెస్ సమ్ అష్యూర్డ్) రూ.8,50,025 కోట్లకు చేరి 211 శాతం వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ సాల్వెన్సీ నిష్పత్తి 1.96గా కొనసాగుతుండగా, ఇది నియంత్రణ సంస్థ నిర్దేశించిన కనీస ప్రమాణం 1.50 కంటే గణనీయంగా ఎక్కువ. నిర్వహణలోని మొత్తం ఆస్తుల విలువ (ఏయూఎం) 10 శాతం పెరిగి రూ.5,24,850 కోట్లకు చేరింది. సంస్థ రుణ పెట్టుబడుల్లో 94 శాతం ఏఏఏ రేటింగ్ లేదా సార్వభౌమ (సావరిన్) సెక్యూరిటీల్లో ఉండటం కంపెనీ బలమైన ఆర్థిక పునాదిని ప్రతిబింబిస్తోంది.

### ప్రైవేట్ బీమా రంగంలో అగ్రస్థానం

వ్యక్తిగత కొత్త వ్యాపార ప్రీమియం, వ్యక్తిగత రేటెడ్ ప్రీమియం విభాగాల్లో వరుసగా 24.9 శాతం, 22.2 శాతం మార్కెట్ వాటాతో ఎస్‌బీఐ లైఫ్ ప్రైవేట్ బీమా రంగంలో అగ్రస్థానాన్ని కొనసాగిస్తోంది. కొత్త వ్యాపార విలువ రూ.1,408 కోట్లకు చేరి 29శాతం వృద్ధిని నమోదు చేయగా, వీఓఎన్‌బీ మార్జిన్ 26.2 శాతంగా ఉంది. ఇండియన్ ఎంబెడెడ్ వ్యాల్యూ 15 శాతం పెరిగి రూ.85,293 కోట్లకు చేరింది.

## వ్యయాల భారం.. కోలిండియా మార్జిన్‌పై ప్రభావం

- ఈ బిట్డా మార్జిన్ 33శాతం నుంచి 31శాతానికి తగ్గుదల

**కోల్‌కతా:** ప్రభుత్వ రంగ బొగ్గు దిగ్గజం కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) 2026–27 తొలి త్రైమాసికంలో పెరిగిన ఇన్‌పుట్ వ్యయాలు, పన్నుల భారం కారణంగా నిర్వహణ లాభదాయకత (ఈబిట్డా మార్జిన్)పై ఒత్తిడిని ఎదుర్కొంది. ఈబిట్డా మార్జిన్ గత ఏడాది 33 శాతం నుంచి 31 శాతానికి తగ్గగా, పన్ను అనంతర నికర లాభం (పీ ఏటీ) 0.7 శాతం పెరిగి రూ.8,850 కోట్లకు చేరింది. మొత్తం వ్యయం 12 శాతం పెరిగి రూ.36,816 కోట్లకు చేరగా, ఆదాయం 8 శాతం వృద్ధితో రూ.48,295 కోట్లుగా నమోదైంది. ఝార్ఖండ్ మినరల్ బేరింగ్ ల్యాండ్ సెస్, ఇతర పన్నులు, ఇంధనం, ముడిసరుకు, ఔట్ సోర్సింగ్ వ్యయాలు పెరగడం మార్జిన్‌పై ప్రభావం చూపింది. ముడి సరుకు వ్యయం 27 శాతం, కాంట్రాక్టు వ్యయాలు 11 శాతం పెరిగాయి. బొగ్గు ఉత్పత్తి 7శాతం తగ్గి 169.63 మిలియన్ టన్నులకు పరిమితమైనప్పటికీ, అమ్మకాలు 4శాతం పెరిగి 197.86 మిలియన్ టన్నులకు చేరాయి. దీంతో బొగ్గు నిల్వలు 22 శాతం తగ్గాయి. మొత్తం ఉత్పత్తిలో 69 శాతం కాంట్రాక్టు మైనింగ్ ద్వారానే లభించగా, ఈ–వేలం, వాష్డ్ కోల్ ధరల పెరుగుదలతో సగటు అమ్మకాల ధర టన్నుకు 3 శాతం పెరిగి రూ.2,276.62కు చేరింది.



# 'యానిమల్'తో నా కెరీర్ మారిపోయింది

'యానిమల్' సినిమాతో ఒక్కసారిగా స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి తన సినీ ప్రయాణంలో ఆ చిత్రం కీలక మలుపు అని పేర్కొన్నారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, 'యానిమల్' విడుదలకు ముందు తన నటనను నిరూపించుకునే అవకాశాల కోసం ఎంతోకాలం ఎదురుచూడాల్సి వచ్చేదని, ఆ సినిమా ఘనవిజయం తర్వాత దర్శక, నిర్మాతల్లో తనపై విశ్వాసం పెరిగిందని చెప్పారు. దీంతో ఇప్పుడు విభిన్నమైన కథలు తన వద్దకు వస్తున్నాయని, కేవలం కెరీర్‌లో నిలదొక్కుకోవాలనే ఆలోచనతో కాకుండా తనకు నిజంగా నచ్చిన కథలను మాత్రమే ఎంపిక చేసుకునే స్వేచ్ఛ లభించిందని తెలిపారు. రాత్రికి రాత్రే వచ్చిన స్టార్‌డమ్‌ను మొదట్లో జీర్ణించుకోవడం కాస్త కష్టంగా అనిపించినా, కాలక్రమేణా అలవాటు పడిపోయానని త్రిప్తి వెల్లడించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అహంకారానికి తావివ్వకుండా తన పనిపైనే పూర్తిగా దృష్టి పెడతానని చెప్పారు. సినీ నేపథ్యం లేని కుటుంబం నుంచి రావడం వల్ల వినయంగా ఉండడం నేర్చుకున్నానని, అదే తన బలమని పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన 'ఓ రోమియో' ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, దానిని వ్యక్తిగత వైఫల్యంగా భావించనని త్రిప్తి స్పష్టం చేశారు. ప్రతి నటుడు, నటి తమ పాత్ర కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తారని, అయితే సినిమా విజయం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని, ప్రతి ప్రయత్నం ఆశించిన ఫలితాన్నే ఇస్తుందనే హామీ ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక నటిగా ప్రతి చిత్రంలో కొత్తదనం చూపించాలనే తపనతోనే ముందుకు సాగుతున్నానని, ప్రేక్షకులు తన నుంచి వైవిధ్యమైన పాత్రలను ఆశించేలా నటించాలనేదే తన లక్ష్యమని పేర్కొన్నారు. 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రే వచ్చిన స్టార్‌డమ్‌ను మొదట్లో అర్థం చేసుకోవడం, దానికి అలవాటు పడటం కాస్త కష్టంగా అనిపించిందని త్రిప్తి తెలిపారు.

## ఆదర్శ కుటుంబంలో చిట్టిబాబు గ్లింప్స్ విడుదల



టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రవ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్నచిత్రం 'ఆదర్శ కుటుంబం' వెంకీ 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి.. అంటూ మేకర్స్ హైప్ పెంచేస్తున్నారు. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా వెంకీ పోషిస్తున్న చిట్టిబాబు పాత్ర గ్లింప్స్‌ను షేర్ చేశారు. కిచెన్‌లో ఏసీనా.. నాన్న నువ్వు వంట చేసేటప్పుడు హ్యాపీగా ఏసీ వేసుకుని చేసుకోవచ్చు. అవును నేను మ్యాన్ ఆఫ్ ది హౌస్. వాషింగ్ మెషిన్ డా ఉంది.. నీకు పని బాగా తగ్గిపోయినట్టేనని శ్రీనిధిశెట్టి అంటున్న డైలాగ్స్‌తో షురూ అయింది గ్లింప్స్. చిట్టిగారు అని రఘుబాబు అంటుంటే అస్తమానం తలతిప్పకండి బుజ్జిగారు మెడ పట్టేస్తుంది.. నాకు ఎవరేం పని చేసినా నచ్చదు. అందు అన్నీ నేనే చూసుకుంటానంటున్నాడు వెంకీ.. ఆదర్శ కుటుంబం అంటూ నారా రోహిత్ డైలాగ్స్‌తో ఎండ్ అయింది గ్లింప్స్. మొత్తానికి చిట్టిబాబుగా వెంకీ అండ్ ఫ్యామిలీ పక్కా వినోదాన్నిఅందించబోతుందని తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో జీఎఫ్ ఫేవ్ శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. వెంకటేష్, త్రివిక్రవ్ కాంబోలో వస్తున్న మొదటి ఫుల్ లెంగ్త్ సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

## సెప్టెంబర్‌లో మహేంద్రగిరి వారాహి

సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లమూడి ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి' సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు టీవ్ వెల్లడించింది. ఈ సినిమా కోసం రెండున్నరేళ్లు చర్చలు జరిగినట్లు సుమంత్ తెలిపారు. మధ్యలో ఈ సినిమా సందిగ్ధంలో పడిందని గుర్తుచేసుకున్నారు. ఇందులో ట్విస్ట్‌లు చాలా ఉన్నాయని తెలిపారు. ఓ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాలు కనిపిస్తారని నిర్మాత మధు వెల్లడించారు. కథ నచ్చడంతో వెంటనే ఓ చేశారు. వారాహి అమ్మవారిగా నటించారా లేదా.. మరేదైనా పాత్రలో కనిపిస్తారా అనేది స్క్రీన్‌పై చూసి తెలుసుకోవాలి. సంతోష్‌కు ఆధ్యాత్మికత, చరిత్ర గురించి చాలా విషయాలు తెలుసు. మొదట అనుకున్న కథలో కొన్ని మార్పులు చేసి దీన్ని రూపొందించాం. ఇందులో నటించడం చాలా ఆసక్తిగా అనిపిస్తోంది.

## ఎన్టీఆర్ భుజానికి గాయం!



గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ భుజానికి గాయమవడంతో ఆయనకు 6 నుంచి 8 వారాల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఘటనతో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి భయం అవసరం లేదని వైద్య బృందం స్పష్టం చేసింది. గాయం అనంతరం ఎన్టీఆర్‌ను డాక్టర్ జె. మధుసూదన్ రావు, డాక్టర్ ఆర్.ఏ. పూర్ణచంద్ర తేజస్వి నేతృత్వంలోని వైద్య బృందం పరీక్షించింది. భుజం పూర్తిగా కోలుకోవాలంటే ఎలాంటి శారీరక శ్రమ లేకుండా కనీసం 6 నుంచి 8 వారాలు విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించింది. దీంతో దాదాపు రెండు నెలల పాటు ఎన్టీఆర్ షూటింగ్‌లకు దూరంగా ఉండనున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్ల నేపథ్యంలో ఆయన బృందం అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ప్రస్తుతం ఆయనకు తగిన వైద్యం అందుతోందని, ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను అధికారికంగానే వెల్లడిస్తామని పేర్కొంది. ఈ గాయం కారణంగా ఎన్టీఆర్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రాల షూటింగ్‌లు తాత్కాలికంగా వాయిదా పడనున్నాయి. ఇదిలా ఉండగా, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుతూ అభిమానులు సోషల్ మీడియాలో పెద్దఎత్తున #గెట్ విల్ సూన్ ఎన్టీఆర్ అంటూ సోషల్ మీడియాలో సందేశాలు పోస్టు చేస్తున్నారు.

## ప్రముఖ హాస్య నటి పావలా శ్యామల కన్నుమూత

తెలుగు సినీ పరిశ్రమలో తనదైన హాస్య నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ పావలా శ్యామల కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. ఆమె మరణవార్తతో టాలీవుడ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.పలు చిత్రాల్లో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించిన పావలా శ్యామల, ముఖ్యంగా హాస్య పాత్రలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆంధ్రావాలా, గోలీమార్ తదితర చిత్రాల్లో ఆమె నటించిన సన్నివేశాలు ఇప్పటికీ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతుంటాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్న ఆమెకు టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు చేయూత అందించారు. అయినప్పటికీ ఆరోగ్యం క్షీణించడంతో చికిత్స పొందుతూ కన్నుమూశారు.పావలా శ్యామల మృతిపై సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నివాళులర్పించారు.

## వినాయక చవితికి బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ

వినాయక చవితి పండుగ సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సినిమాల సందడి నెలకొననుంది. సెప్టెంబర్ రెండో వారంలో పలు చిత్రాలు విడుదలకు సిద్ధమవుతుండటంతో బాక్సాఫీస్ పోటీ ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్', 'ఎపిక్', 'మారమ్మ' చిత్రాలు అదే వారంలో విడుదల కానుండగా, తమిళ స్టార్ హీరో కార్తీ నటిస్తున్న భారీ అంచనాల సీక్వెల్ 'సర్దార్ 2' కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. విభిన్న కథాంశాలతో తెరకెక్కిన ఈ చిత్రాలపై సినీ ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ పోటీలోకి తాజాగా మరో చిత్రం చేరింది. సముంత్ హీరోగా రూపొందిన మైథలాజికల్ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వరుసగా పలు చిత్రాలు ఒకే వారంలో విడుదలవుతుండటంతో ఈసారి వినాయక చవితి సందర్భంగా బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ నెలకొనే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## త్వరలోనే రాకా షూటింగ్‌లోకి అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్,స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పాన్–ఇండియా చిత్రం రాకా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కొత్త షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రబృందం త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సీన్ చిత్రీకరించనుంది. ఈ సీన్‌ను సినిమా హైలైట్‌గా నిలిచేలా అత్యంత భారీ స్థాయిలో ఎ÷–లాన్ చేసినట్లు తెలుస్తోంది.ఈ ఎపిసోడ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. అట్లీ మార్క్ స్టైలిష్ విజువల్స్, హై వోల్టేజ్ యాక్షన్‌తో బన్నీ ఎంట్రీ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ ఇప్పటివరకు కనిపించని వైల్డ్ అండ్ రగ్గడ్ లుక్లో కనిపించనున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇంట్రడక్షన్ సీన్‌లో ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ స్టైల్ అభిమానులను ఆశ్చర్యపరిచేలా ఉంటాయని సమాచారం. 'పుష్ప' తర్వాత మరోసారి పూర్తిగా భిన్నమైన పాత్రలో బన్నీ కనిపించనున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'రాకా'లో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ డా కీలక పాత్రల్లో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. ముగ్గురు స్టార్ హీరోయిన్లు ఒ సినిమాలో భాగం కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' కథ మాఫియా ప్రపంచం చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఓ శక్తివంతమైన డాన్ జీవితాన్ని ంద్రంగా చేసుకుని యాక్షన్,



ఎమోషన్స్, థ్రిల్లింగ్ మలుపులతో కథ సాగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అట్లీ తన గత చిత్రాల మాదిరిగానే కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భారీ విజువల్ ట్రీట్‌ను అందించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది.

## ఒకేసారి అన్ని సినిమాలు చేస్తే బెస్ట్ ఇవ్వలేం



'మిరాయ్' విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక రితికా నాయక్ ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి నటించిన 'కొరియన్ కనకరాజు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన ఈ కామెడీ హారర్ చిత్రం ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రితికా తన కెరీర్, సినిమా విశేషాలు, వ్యక్తిగత అభిరుచుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. రితికా మాట్లాడుతూ, తనకు వచ్చిన ప్రతి సినిమాను అంగీకరించడం తన లక్ష్యం కాదని స్పష్టం చేసింది. ఒకేసారి అనేక చిత్రాలు చేస్తే ప్రతి పాత్రకు వందశాతం న్యాయం చేయలేమని, అందుకే మంచి కథలు, తనకు నటిగా సవాలు విసిరే పాత్రలనే ఎంపిక చేసుకోవాలని భావిస్తానని తెలిపింది. ప్రేక్షకులు తన నుంచి నాణ్యమైన నటనను మాత్రమే ఆశించాలని, అదే తన ప్రధాన లక్ష్యమని చెప్పింది. 'కొరియన్ కనకరాజు' గురించి మాట్లాడుతూ, కామెడీ హారర్ జానర్ పాతదే అయినా ఇందులోని కథ, కాన్సెప్ట్ మాత్రం పూర్తిగా కొత్తగా ఉంటుందని తెలిపింది. రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ కథలో వరుణ్ తేజ్ 'కనకరాజు'గా కనిపిస్తారని, ఆ పాత్ర 'కొరియన్ కనకరాజు'గా ఎలా మారుతుందనేది చిత్రంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొంది. కథలో కొరియన్ థీమ్‌ను ఆసక్తికరంగా మిళితం చేశారని, ప్రేక్షకులకు వినోదంతో పాటు కొత్త అనుభూతిని అందించే సినిమా అవుతుందని నమ్మకం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్, సత్య మధ్య వచ్చే కామెడీ ట్రాక్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని చెప్పిన రితికా, వీటీవీ గణేశ్, బుల్లిరాజు రేవంత్ వంటి హాస్యనటులు కూడా తమదైన శైలిలో వినోదాన్ని పంచుతారని తెలిపింది. ప్రతి పాత్రకు కథలో ప్రాధాన్యం ఉంటుందని, ప్రేక్షకులు థియేటర్లలో పూర్తి స్థాయిలో ఎంజాయ్ చేసేలా సినిమా రూపొందిందని పేర్కొంది. ఈ చిత్రంలో తాను 'చైత్ర' పాత్రలో కనిపిస్తానని, అనంతపురంలోని కియా ఫ్యాక్టరీలో పనిచేసే ఆధునిక యువతిగా, కొరియన్ సంస్కృతిని అమితంగా ఇష్టపడే అమ్మాయి పాత్రను పోషించానని వెల్లడించింది. తన తొలి చిత్రంలో పల్లెటూరి అమ్మాయిగా, 'మిరాయ్'లో సన్యాసినిగా నటించానని, కానీ ఈ సినిమాలో చేసిన పాత్ర తన నిజ జీవితానికి చాలా దగ్గరగా ఉంటుందని చెప్పింది వ్యక్తిగతంగా కూడా తనకు కొరియన్ సంస్కృతి, కే–డ్రామాలు, కే–పాప్ అంటే ఎంతో ఇష్టమని, దర్శకుడు కథ చెప్పినప్పుడు షూటింగ్ కోసం కొరియా వెళ్లే అవకాశం ఉందన్న ఆలోచనే తనను ఎక్కువ ఉత్సాహపరిచిందని నవ్వుతూ చెప్పింది. ఈ సినిమా కోసం కొన్ని కొరియన్ డైలాగులు కూడా ప్రత్యేకంగా నేర్చుకున్నానని తెలిపింది. సినిమాలో తాను క్లాస్ లుక్‌లో కనిపిస్తే, వరుణ్ తేజ్ పూర్తిగా మాస్ స్టైల్‌లో కనిపిస్తారని చెప్పింది. దెయ్యాలున్నాయని తాను నమ్ముతానని రితికా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. చిన్నప్పుడు స్నేహితులతో కలిసి ఓజా బోర్డు తయారు చేసి ఆడిన తర్వాత తమ అందరికీ ఏదో ఒక చెడు అనుభవం ఎదురైందని గుర్తుచేసుకుంది. తాను మెట్లపై నుంచి జారి పడగా, తన స్నేహితుల్లో ఒకరికి ప్రమాదం జరిగిందని, ఆ తర్వాత అలాంటి విషయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నానని నవ్వుతూ తెలిపింది.

Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277